



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 361 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ ఆదివారం 1 సెప్టెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


### అమరావతి-అయోధ్య-శివాజీ విగ్రహం

## మోదీ హస్తవాసి సరిగా లేదా?



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** వరుసగా రెండుసార్లు అధికారంలో కొనసాగి.. ప్రభుత్వ వ్యతిరేకతను తట్టుకుని మళ్లీ గెలవడం చాలా కష్టం. దీనిని సాధ్యం చేశారు నరేంద్ర మోదీ. అయితే, గత రెండుసార్ల కంటే మూడోసారి సొంతంగా మెజారిటీ సాధించలేకపోయారు. ఇప్పుడిక నాలుగో సారి కూడా తమదే అధికారం అంటూ ప్రకటనలు చేస్తున్నారు. ఇదంతా ఎలా ఉన్నా.. మోదీ 'హస్త'వాసి తగ్గిందనే అభిప్రాయం అందరిలోనూ వ్యక్తం అవుతోంది. వాస్తవానికి మూడో విడతలో 400 పైగా సీట్లు సొంతంగానే సాధిస్తామని **మిగతా 2లో..**

## మస్క్‌కు షాక్ ఇచ్చిన బ్రెజిల్ !



**బ్రెజిల్ :** ఎక్స్ కు సంబంధించి బ్రెజిల్ దేశంలో ఒక ప్రతినిధిని నియమించాలని అక్కడి కోర్టు పలుమార్లు ఆదేశించింది. ప్రముఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్'ను తమ దేశంలో నిషేధిస్తూ బ్రెజిల్ సుప్రీం కోర్టు ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ కు షాక్ ఇచ్చింది. ఇప్పటికే ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన చైనాతో పాటుగా ఇరాన్, తుర్కెమిస్థాన్, నార్త్ కొరియా, ఉజ్బెకిస్థాన్, రష్యా, మయన్మార్ దేశాలు తమ దేశాలలో ఎక్స్ వాడకాన్ని నిషేధించాయి. ఎక్స్ కు సంబంధించి బ్రెజిల్ దేశంలో ఒక ప్రతినిధిని నియమించాలని **మిగతా 2లో..**



### ఏపీలో

## హైడ్రా చర్చ

### లోకేష్ నుంచి రియాక్షన్ !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** గత కొన్ని రోజుల నుంచి హైదరాబాద్ తో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ "హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా)" వ్యవహారం తీర్ర్వ చర్చనీయాంశం అవుతున్న సంగతి తెలిసిందే. చెరువులను ఆక్రమించి కట్టిన నిర్మాణాలు, ఎఫ్.టీ.ఎల్. పరిధిలోని కట్టడాలపై హైడ్రా విరుచుకుపడుతుంది. ఈ సమయంలో హైడ్రాపై ప్రజల నుంచి పలు **మిగతా 2లో..**

### సచివాలయ ఉద్యోగులకు

# ఉపశమనం




- సచివాలయాల సిబ్బంది పెన్షన్ పంపిణీ కార్యక్రమం
- ఏపీ ప్రభుత్వం పాలనా పరంగా కీలక నిర్ణయాలు
- వైసీపీ అనుకూల ధోరణితో వ్యవహరిస్తున్న అధికారుల పై చర్యలు
- ఆర్థిక శాఖలో బిల్లుల చెల్లింపు విషయం పైన ప్రభుత్వంలో చర్చ

### రేషన్‌కార్డులు ఉన్నవారికి మరో శుభవార్త

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ ప్రభుత్వం పాలనా పరంగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన అధికారుల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటోంది. ప్రభుత్వం మారిన తరువాత వైసీపీ అనుకూల ధోరణితో వ్యవహరిస్తున్న అధికారుల పై చర్యలు ప్రారంభించింది. ప్రస్తుత ప్రభుత్వంలో వైసీపీ కోవర్టులుగా కొందరు వ్యవహరిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయి. ఇప్పుడు ఏపీ సచివాలయంలో ప్రక్షాళన దిశగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రక్షాళన ఏపీ పాలనా కేంద్రం సచివాలయంలో ప్రభుత్వం ప్రక్షాళన ప్రారంభించింది. వైసీపీ **మిగతా 2లో..**

### ముంబై నటి వేధింపుల కేసులో సజ్జల

## నిర్ణయం!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ముంబై నటి కాదంబరీ జెత్వానీ వ్యవహారం తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. తనను వైసీపీ నేత కుక్కల విద్యా సాగర్ తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడని ఆరోపిస్తూ.. గత ప్రభుత్వంలోని పెద్దలు, పోలీస్ అధికారుల పాత్రనూ ప్రత్యేకంగా ప్రస్థావించింది. దీంతో... ఈ విషయం తీవ్ర సంచల నంగా మారింది. ఈ నేపథ్యంలో... గత రెండు మూడు రోజులుగా మీడియాలో హల్ చల్ చేసిన ఈ విషయం.. ఇప్పుడు విజయవాడ పోలీసుల వద్దకు చేరింది. ఇందులో భాగంగా... విజయవాడ సీపీని కలిసి జెత్వానీ... తనపై వేధింపులు జరిగాయంటూ పలు ఆధారా లను అందజేసినట్లు చెబుతున్నారు. ఈ సమయంలో... సజ్జల రామకృష్ణారెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. అవును... గత ప్రభుత్వంలోని పెద్దలు, పోలీసు అధికారులపై ముంబై నటి కాదంబరీ జెత్వానీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్న వేళ స్పందించిన సజ్జల రామకృష్ణారెడ్డి.. ఆమె చేసిన ఆరోపణలను ఖండించారు. ఈ సందర్భంగా తనపై అసత్య ప్రచారాలు చేస్తు న్నారని ఫైరవుతూ వారిపై చర్యలకు ఉపక్రమించారు. ఇందులో **మిగతా 2లో..**



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** బాలీవుడ్ నటి కేసు వ్యవహారం ఏపీ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఓ పారిశ్రామికవేత్త కోసం నాటి ప్రభుత్వ నేతలు , అధికారులు

### కాదంబరీ జెత్వాని ఇష్యూలో

## స్పందించరే!

కూడబల్కొని కాదంబరీ జెత్వానిని వేధించిన వైనం ఏపీ ప్రజలను నివ్వెరపరుస్తోంది. మనుషులు అనే వాళ్లు ఎవరైనా ఇంత దారుణంగా వ్యవహరిస్తారా? అని వైసీపీ పెద్దలు, అధికారుల తీరును అసహించుకుంటున్నారు. ఈ విషయంలో ఐపీఎస్ లు కూడా ఉండటంతో ప్రభుత్వం ఉన్నత స్థాయికి విచారణకు ఆదేశించింది. ఇందులో ఎంతటి వారున్నా **మిగతా 2లో..**

### ఏపీలో సెప్టెంబర్ 7న

## మద్యం బంద్

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో మద్యం షాపులు సెప్టెంబర్ 7న మూత పడబోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తీసుకురాబోతున్న ఎక్సైజ్ పాలసీ ద్వారా తమకు అన్యాయం జరుగుతుందన్న ఆందోళనతో ఉన్న మద్యం షాపుల ఉద్యోగులు ఇలా ఒక్క రోజు షాపులు మూసేసి నిరసన తెలపాలని నిర్ణయించారు. ఈ మేరకు ఏపీ బేవరేజెస్ ఉద్యోగుల సంఘం నిర్ణయం **మిగతా 2లో..**






### తిరుమల శ్రీవారి లడ్డూ జారీ

## విధానంలో మార్పులు

**తిరుపతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆధార్ కార్డు ఉంటేనే లడ్డూ ఇవ్వాలని టీటీడీ నిర్ణయం. నేటి నుంచే ఈ నూతన విధానాన్ని అమల్లోకి తెచ్చిన టీటీడీ. ఓ భక్తుడికి ఒక లడ్డూ మాత్రమే ఇచ్చేలా టీటీడీ నిర్ణయం. శ్రీవారిని దర్శించుకున్న భక్తులకు దర్శన టికెట్ పై ఒక్క లడ్డూను మాత్రమే ఇస్తున్న టీటీడీ. టిటిడి ఈ నిర్ణయన్ని త్వరలో మార్చుకోవాలని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### హైడ్రా ఆందోళనల్లో

## హైదరాబాదీలు



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** గతకొన్ని రోజులుగా హైదరాబాద్ లో హైడ్రా వ్యవహారం తీవ్ర చర్చనీయాంశం అవుతున్న సంగతి తెలిసిందే. దీంతో హైదరాబాద్‌లో ఇప్పుడు హైడ్రా ఆందోళన ఎక్కువగా నెలకొందనే చర్చ బలంగా మొదలైంది. ఈ విషయంలో మధ్యతరగతి, **మిగతా 2లో..**



## పార్టీ మార్పు ప్రచారంపై రోజా క్లారిటీ !

**తిరుపతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ నేతలు పార్టీలు మారుతున్నట్లు ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే.. ఈ విషయంలో జగన్ పలు జాగ్రత్తలు తీసుకుంటున్నా.. జరిగేది జరుగుతుందని అంటున్నారు. ఇక జరుగుతున్న ప్రచారానికి మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావులు బలం చేకూర్చిన పరిస్థితి. ఇదే సమయంలో మరికొంతమంది వైసీపీ రాజ్యసభ సభ్యులు గోడ దూకేందుకు సిద్ధమవుతున్నారనే ప్రచారం జరుగుతుంది! ఈ సమయంలో గోడమీద పిల్లులు (గోపి)లు శాశ్వతం కాదని.. వైసీపీలో జగన్, జెండా మోసే కార్యకర్తే శాశ్వతం అని మాజీమంత్రి పేర్ని నాని లాంటి నేతలు స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గోపీల వ్యవహారంపైనా, తనపై జరుగుతున్న ప్రచారంపైనా రోజా స్పందించారు. ఏపీలో ఎన్నికల ఫలితాల అనంతరం ఏపీలో పలువురు కీలక నేతలు, మాజీ మంత్రులు పార్టీలు **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## మోదీ హస్తవాసి సరిగా లేదా?

చెప్పుకొంది బీజేపీ. కానీ, 300 కూడా దాటలేకపోయింది. ఇప్పుడిక ఆయన గత రెండు విడతల్లో చేసిన పనులపై చర్చ మొదలైంది. అయ్యో అమరావతి.. ప్రధాని మోదీ చేతుల మీదుగా 2015లో మొదలైంది ఆంధ్రుల కలల రాజధాని అమరావతి. అసలే రాజధాని భాగ్యం లేని ఆంధ్రులు. మద్రాసు నుంచి వెళ్లిపోవాల్సి వచ్చి, కర్నూలును వదిలేసి, హైదరాబాద్ ను ఖాళీ చేయాల్సిన పరిస్థితుల్లో అమరావతి వారి శాశ్వత రాజధానిగా ఆశాకిరణంలా కనిపించింది. కానీ, 2015-19 మధ్య అమరావతి ఓ కొలిక్కిరాలేదు. వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చాక మూడు రాజధానుల పాటతో అమరావతి పూర్తిగా వెనక్కుపోయింది. ఇప్పుడు మూడో విడత మోదీ సర్కారులో, రెండో విడత (విభజిత) చంద్రబాబు పాలనలో అమరావతి భవితవ్యం ఏమిటో చూడాలి. అయ్యో అయోధ్య.. శతాబ్దాల కల అయిన అయోధ్య రామాలయం నిర్మాణం గత జనవరిలో నెరవేరింది. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా సాగిన ప్రారంభోత్సవాన్ని పూర్తిగా మోదీ 'చేతుల' మీదుగానే నిర్వహించారు. బాల రాముడికి ఆయనే వస్త్రాలు తీసుకెళ్లారు. కానీ.. అయోధ్యలో భారీ వర్షాలతో గర్భగుడిలోకి నీరు చేరింది. అత్యంత ఘనంగా, అత్యంత అట్టహాసంగా ప్రారంభమైన మందిర పై కప్పునకు ఆరు నెలలకే చిల్లు పడడం విమర్శలకు తావిచ్చింది. ఆలయ పరిసరాల్లో సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేదనే ఆరోపణలు ఉన్నాయి. శివాజీ మన్నించు అమరావతి, అయోధ్య తర్వాత ఇటీవల మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం కుప్పకూలింది. ఇది కూడా మోదీ చేతుల మీదుగా ప్రారంభించినదే కావడం గమనార్హం. అసలే శివాజీ మహారాష్ట్ర ఆత్మగౌరవ ప్రతీక. అందులోనూ అక్కడ రెండు నెలల్లో ఎన్నికలు ఉన్నాయి. దీంతో మోదీ జరగబోయే నష్టాన్ని ఊహించారు. శిరస్సు వంచి క్షమాపణలు కోరారు. కాగా, మోదీ ప్రారంభించిన ఢిల్లీ విమానాశ్రయం పై కప్పు జూన్ నెలలో కుప్పకూలింది. ఒక ట్యాక్సీ డ్రైవర్ చనిపోయారు. మోదీ సొంత రాష్ట్రం గుజరాత్ లోని రాజ్ కోట్ శివారులో మోదీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించారు. సంవత్సరం లోపే, టెర్మినల్ ప్యాసింజర్ డ్రాప్- పికప్ ఏరియాలోని భవనం పందిరిలో కొంత భాగం కూలిపోయింది.

## మస్క్‌కు షాక్ ఇచ్చిన బ్రెజిల్ !

అక్కడి కోర్టు పలుమార్లు ఆదేశించింది. అయితే ప్రతినిధిని నియమించేందుకు ఎలాన్ మస్క్ అంగీకరించకపోవడంతో చివరకు దానిని తమ దేశంలో నిషేధిస్తూ ఆదేశాలు ఇచ్చింది. నిషేధపు ఉత్తర్వులను అతిక్రమించి దానిని ఉపయోగిస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించింది. బ్రెజిల్ లో 80 లక్షల మంది ఎక్స్ ఖాతాను వినియోగిస్తున్నారు. వీరి ఖాతాల వినియోగానికి సంబంధించి ఏవైనా న్యాయవివాదాలు ఏర్పడినప్పుడు వాటిని పరిష్కరించుకోవడానికి ఒక న్యాయ సలహాదారును నియమించాలని సుప్రీం కోర్ట్ సూచించింది. దానిని ఎక్స్ సంస్థ పట్టించుకోకపోవడంతో నిషేధపు ఉత్తర్వులు జారీ చేసింది.

## ఏపీలో హైడ్రా చర్చ

ప్రశంసలు అందుతున్నాయని అంటున్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశం అవుతుంది. పైగా రేవంత్ రెడ్డి సర్కార్ కూడా ఆ డిపార్ట్మెంట్ కు బడ్జెట్ లో భారీగా నిధులు కేటాయించడంతోపాటు.. ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్ కూడా మంజూరుకు అనుమతి ఇచ్చిన పరిస్థితి! దీంతో... ప్రకృతిని, సహజ సంపదను కాపాడే విధంగా ఏపీలో కూడా హైడ్రా తరహా వ్యవస్థ ఏర్పాటుపై చర్చ మొదలైంది. ఇటీవల విశాఖలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ కూడా ఈ విషయంపై స్పందించారు. ఏపీలో హైడ్రా అవసరాన్ని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ స్పందించారు. అవును... తెలంగాణలో హైడ్రా తీవ్ర చర్చనీయాంశం అవుతున్న నేపథ్యంలో... ఏపీలో జరిగినట్లు చెబుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునేందుకు ఈ తరహాలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి చర్యలు తీసుకునే అవకాశం ఉందా అనే చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో మీడియా ఇదే విషయాన్ని లోకేష్ వద్ద ప్రస్తావించింది. ఈ సందర్భంగా స్పందించిన మంత్రి లోకేష్... తెలంగాణ ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుందని.. వాటితో ఏపీకి ఎలాంటి సంబంధం లేదన్నట్లుగా లోకేష్ తెలిపారు. ఇదే సమయంలో ఏపీలో అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం పరిశీలిస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా... ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తుచేసిన మంత్రి... ఇప్పటికే మద్యం కుంభకోణం, ఇసుక కుంభకోణం, మైనింగ్ కుంభకోణంతో పాటు మరికొన్ని వ్యవహారాలపై ఇప్పటికి పనులు మొదలయ్యాయన్నట్లుగా తెలిపారు. ఇదే సమయంలో... అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ శాఖ చర్యలు తీసుకుంటుందని లోకేష్ తెలిపారు.

## నిర్ణయం!

భాగంగా "ముంబై నటికి వేధింపులు సజ్జల సహాయం" పేరుతో కథనం ప్రచురించి, తనపై దుష్ప్రచారం చేశారంటూ ఓ ప్రధాన దినపత్రికతో పాటు.. ఆ కథనం ఆధారంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆ పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్యపైనా పరువు నష్టం దావా వేశారు. ఈ సందర్భంగా అటు దినపత్రికకు, ఇటు వర్ల రామయ్యకు వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల లీగల్ నోటీసులు పంపించారు. ఆ పత్రికలో వచ్చిన కథనాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ నాయకులు, ఆ పార్టీ సోషల్ మీడియా తనపై దుష్ప్రచారానికి దిగుతోందని ఆయన ఫైర్ అయ్యారు. ఈ నేపథ్యంలోనే తాజాగా వారికి లీగల్ నోటీసులు పంపించారు. ఈ సందర్భంగా... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం.. పగ్గాలు చేపట్టినప్పటి నుంచీ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు ఆయన ఆరోపించారు. తనను అప్రదిష్టపాలు చేయడంలో భాగంగానే ఈ నటిని తెలుగుదేశంపార్టీ రంగంలోకి దింపిందని ఆరోపించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలుచెయలేక, ప్రజలను పక్కదారి పట్టించేలా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు.

## ఉపశమనం

పాలనలో కీలక శాఖల్లో ముఖ్య హోదాల్లో ఉన్న ఉద్యోగులకు స్థాన చలనం మొదలైంది. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత కొన్ని శాఖల్లో వైసీపీ కోవర్టులు పని చేస్తున్నారనే అభిప్రాయం కొందరు మంత్రులు వ్యక్తం చేస్తున్నారు. తాజాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలోనూ పలువురు మంత్రులు ఈ సందేహం వ్యక్తం చేసారు. దీంతో, ఇలాంటి వారు ఉంటే గుర్తించి చర్యలు తీసుకోవాలని సీఎస్ ను ప్రభుత్వం ఆదేశించింది. ఉత్తర్వులు దీంతో, సచివాలయంలో శాఖల వారీగా సీఎస్ నివేదికలు కోరారు. సుదీర్ఘ కాలంలో ముఖ్య శాఖల్లో కీలక హోదాలో కొనసాగుతున్న వారి సమాచారం సేకరించారు. ప్రభుత్వంలోని ముఖ్యులు సందేహాల నేపథ్యం లో సుదీర్ఘ కాలంగా కీలక హోదాల్లో కొనసాగుతన్న వారిని స్థాన చలనం చేస్తూ నిర్ణయించారు. అందులో భాగంగా ముఖ్య శాఖలకు సంబంధించి 13 మందిని వారి ప్రస్తుత స్థానాల నుంచి మార్పు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు. అందులో ఆరుగురిని జీఏడీకి రిపోర్టు చేయాలని ఆదేశించారు. కసరత్తు తాజాగా ఆర్ధిక శాఖలో బిల్లుల చెల్లింపు విషయం పైన ప్రభుత్వంలో చర్చ జరిగింది. మంత్రికి తెలియకుండానే వైసీపీ హాయంలో పనులు చేసిన పులివెందుల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారు. ఆర్ధిక మంత్రి పయ్యావుల జిల్లా పర్యటనలో ఉన్న సమయంలో ఈ బిల్లులు క్లియర్ అయ్యాయి. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉంటే గతంలో తమ హయాంలో పనులు చేసిన వారి బిల్లులు పెండింగ్ లో ఉండగానే వైసీపీ ప్రభుత్వంలో పనులు చేసిన వారికి చెల్లింపు వ్యవహారం కలకలం రేపింది. దీంతో, మొత్తంగా అధికారులు..ఉద్యోగుల పని తీరు..వ్యవస్థ పైన ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ చేసింది.

**సచివాలయల ఉద్యోగులకు బిగ్ రిలీఫ్..!!**

ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏపీ ప్రభుత్వం పెన్షన్ల పంపిణీ ప్రారంభించింది. ఒకటో తేదీ సెలవు కావటంతో ముందురోజునే పెన్షన్లు పంపిణీ చేయాలని నిర్ణయించింది. సీఎం చంద్రబాబు కర్నూలు జిల్లా ఓర్వకల్లులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉండగా రద్దయింది. పెన్షన్లు పంపిణీ చేస్తున్న సచివాలయ సిబ్బంది గురించి చంద్రబాబు తాజా నిర్ణయం తీసుకున్నారు. పెన్షన్ల పంపిణీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వరుసగా మూడో నెల సచివాలయ సిబ్బందితోనే పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హాయంలో వాలంటీర్ల ద్వారా పెన్షన్ల పంపిణీ జరిగేది. ఎన్నికల కోడ్ సమయంలో వాలంటీర్లను పెన్షన్ల పంపిణీలో తప్పిస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. ఆ సమయంలో పెన్షన్ లబ్దిదారులు ఇబ్బందులు పడ్డారు. దీంతో, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వాలంటీర్లను కాదని..సచివాలయ సిబ్బందితోనే ఒక్క రోజులోనే మెజార్టీ పెన్షన్ల పంపిణీ పూర్తి చేయిస్తోంది. మందుబాబులకు షాక్. భారీ వర్షాలతో ఇక, సెప్టెంబర్ 1 ఆదివారం కావటంతో ఈ రోజునే రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ ప్రారంభమైంది. పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉదయం నుంచే సచివాలయాల సిబ్బంది పెన్షన్ పంపిణీ కార్యక్రమం కొనసాగిస్తున్నారు. అయితే, భారీ వర్షాల పైన సమీక్ష చేసిన చంద్రబాబు పెన్షన్ల పంపిణీ పైన ఉన్నతాధికారులకు కీలక సూచన చేసారు. భారీ వర్షాలున్న ఆయా ప్రాంతాల్లో ఇబ్బందులుంటే వచ్చే ఒకట్రెండు రోజుల్లో పెన్షన్ పంపిణీ పూర్తి చేయవచ్చని స్పష్టం చేసారు. చంద్రబాబు సూచన ఈ రోజే పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలంటూ సచివాలయ ఉద్యోగులపై ఒత్తిడి తీసుకు రావద్దని, టార్గెట్ పెట్టవద్దని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. వర్షాలు లేని ప్రాంతాల్లో యధావిధిగా పెన్షన్లు పంపిణీ పూర్తి చేయాలని తెలిపారు. ప్రతీ నెలా ఒక్క రోజులోనే దాదాపు 90 శాతం మేర పెన్షన్ల పంపిణీ పూర్తి చేస్తున్నారు. ప్రస్తుతం భారీ వర్షాలతో పలు గ్రామాలు..ఏజెన్సీ ప్రాంతాల్లో రాకపోకల పైన ప్రభావం చూపుతోంది. దీంతో, సచివాలయ సిబ్బందికి పెన్షన్ల పంపిణీ విషయంలో రిలీఫ్ ఇస్తూ చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.

**రేషన్‌కార్డులు ఉన్నవారికి మరో శుభవార్త** : జూన్ నాలుగోతేదీన బాధ్యతలు స్వీకరించిన జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ విధానాల్లో లోపాలను సరిచేసుకుంటూ వస్తోంది. ఇందులో భాగంగా పౌరసరఫరాల శాఖను ప్రక్షాళన చేయాలని నిర్ణయించింది. కొద్ది సంవత్సరాలుగా పంపిణీ చేస్తున్న రేషన్ సరుకుల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని, పంపిణీ చేసిన ప్యాకెట్లు కూడా గ్రాముల్లో తేడాలున్నాయని గుర్తించింది. పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రాష్ట్రవ్యాప్తంగా గోదాముల్లో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో పంచదార ప్యాకెట్ల తూకాల్లో తేడాలుండటంతో జులై, ఆగస్టు నెలల్లో పంచదార ప్యాకెట్ల పంపిణీని నిలిపివేశారు. అక్టోబరు నుంచి గోధుమ పిండి, కందిపప్పు ఆ రెండు నెలలు బియ్యాన్ని మాత్రమే పంపిణీ చేశారు. ప్రస్తుతం సరిగ్గా తూకం తూసి కేజీ పంచదార ప్యాకెట్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా తయారుచేసి వినియోగదారులకు పంపిణీ చేయబోతున్నారు. ప్యాకెట్ రంగును మార్చి రేషన్ షాపులకు పంపిస్తున్నారు. వచ్చేనెలలో బియ్యంతోపాటు పంచదార కూడా ఇవ్వబోతున్నారు. రేషన్ కార్డుకు అరకేజీ ప్యాకెట్ పంచదార రూ.17కు ఇస్తారు. అక్టోబరు నెల నుంచి కందిపప్పు, గోధుమపిండి పంపిణీ చేస్తారు. అంత్యోదయ అన్నయోజన కార్డు ఉన్నవారికి అరకేజీ పంచదార రూ.13కే అందిస్తారు. వైసీపీ మీద కోపం వైఎస్సార్ మీద చూపొద్దు-చంద్రబాబును కోరిన షర్మిల..! రాగులను కూడా కేటాయించారు పౌరసరఫరాలశాఖ అధికారులు కొన్ని జిల్లాలకు రాగులను కేటాయించారు. రాగులు ఎన్ని కేజీలు తీసుకుంటే అన్ని కేజీలు బియ్యం తగ్గించి ఇస్తారు. మూడు కేజీల వరకు రాగులను రేషన్ లో ఉచితంగా తీసుకునే వెసులుబాటు కల్పించారు. ఇకనుంచి రేషన్ ద్వారా పంపిణీ చేస్తే వస్తువుల్లో తూనికలు, కొలతల్లో ఎటువంటి తేడాలు రాకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. కందిపప్పు, గోధుమపిండి, రాగులు, పంచదార, బియ్యం ఏపీ పౌసరసరఫరాలశాఖ ద్వారా ప్రజలకు పంపిణీ కాబోతున్నాయి. త్వరలోనే చిరుధాన్యాలను రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసి రేషన్ షాపులద్వారా పంపిణీ చేయబోతున్నారు.

## స్పందించరే!

వదలబోమని, జెత్వానికి న్యాయం చేస్తామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే బాలీవుడ్ నటి కాదంబరీ జెత్వాని తనను వేధించిన వైసీపీ నేతలు, అధికారులపై ఫిర్యాదు చేసేందుకు ఏపీకి వచ్చింది. తనను అప్పటి ప్రభుత్వ పెద్దలు, అధికారులు వేధించారని నాడు తనకు ఎదురైనా చేదు అనుభవాలను వివరిస్తూ కన్నీటి పర్యంతమైంది. ప్రస్తుత ప్రభుత్వం తనను, తన కుటుంబాన్ని వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. అయితే, కాదంబరీ జెత్వాని విషయం మూడు రోజులుగా తీవ్ర చర్చనీయంశం అవుతున్నా.. వైసీపీ దుర్మార్గమైన రాజకీయాలపై విమర్శలు వస్తున్నా..ఆ పార్టీ నుంచి ఎవరూ స్పందించడం లేదు. నాటి ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకు అధికారులు అత్యుత్సాహంతో వ్యవహరించి ఇప్పుడు జైలుకు వెళ్లే పరిస్థితిని తెచ్చుకున్నారు. జెత్వానిని టార్చర్ చేసి , సైలెంట్ గా ముంబై పంపారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ లు..నాడు వైసీపీ నేతల ఆదేశాల మేరకే ఇదంతా చేశామని అటు వైపు చూస్తున్నా..వారు సైతం ఇరుక్కుపోయామని అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు

## మద్యం బంద్

తీసుకుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో నియమించిన తమను అన్యాయంగా తొలగించవద్దని వీరు కోరుతున్నారు. ఏపీలో ప్రభుత్వ మద్యం దుకాణాలకు మంగళం పాడాలనే నిర్ణయానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రావడంతో గత ఐదేళ్లుగా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఆందోళన పెరుగుతోంది. గత ప్రభుత్వం పత్రికా ప్రకటన ద్వారా నోటిఫికేషన్ జారీ చేసి డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా తమను నియమించిందని, కానీ తమకి కనీస వేతనం కూడా సమయానికి అందించలేదని తమకి రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐతో పాటు ఓటీలు కూడా ఏజెన్సీలు తినేశాయని వారు ఆరోపించారు. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అయినా తమకు మంచి రోజు లు వచ్చాయని ఆశ పడ్డామని, కానీ ప్రభుత్వమే మద్యం దుకాణాలు ప్రైవేట్ పరం చేసి తమను రోడ్డున పడేయబోతున్నట్లు ప్రసార మాధ్యమాల్లో విస్తృత ప్రచారాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు తాము కూడా మద్దతు తెలియజేశామని, కానీ ఇప్పుడు నూతన ప్రభుత్వమే మద్యం దుకాణాల్లో పనిచేస్తున్నా 18 వేల కుటుంబాలను రోడ్డున పడేసి అన్యాయం చేయొద్దని వేడుకుంటున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలు ప్రైవేట్ పరం చేస్తున్నారనే ప్రచారం పై కూటమి ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోతే ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 4 వ తేదీ నుండి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే నిరసన తీవ్రతరం చేసి 7న రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మద్యం దుకాణాలు బంద్ చేస్తామని తెలిపారు.

## ప్రచారంపై రోజా క్లారిటీ !

మారబోతున్నారంటూ తీవ్ర ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. ఇందులో ప్రధానంగా రోజా గురించిన చర్చ బలంగా నడిచింది. ఆమె ఇకపై తమిళనాట రాజకీయాలు చేయబోతున్నారని, ఇందులో భాగంగా.. తమిళ స్టార్ హీరో విజయ్ పార్టీలో ఆమె చేరబోతున్నార్నే ప్రచారం తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో తాజాగా రోజా స్పందించారు. ఈ రోజు తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఇందులో భాగంగా.. తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని.. అదంతా కేవలం ఊహాగాణాలు మాత్రమే అని ఆమె తేల్చి చెప్పరు. ఇదే సమయంలో తాను పార్టీ మారడం లేదని.. జగనన్నతోనే ఉంటానని ఆమె క్లారిటీ ఇచ్చారు. ఇదే సమయంలో... అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి.. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని విడిచి వెళ్తున్నవారు ఒకసారి పునరాలోచించుకోవాలని హితవు పలికారు. ఆపత్కాలంలో పార్టీకి ద్రోహం చేసినవారి ఎవరూ క్షమించరని మాజీ మంత్రి ఆర్కే రోజా హెచ్చరించారు. అనంతరం... కూటమి ప్రభుత్వ పాలనపై రోజా నిప్పులు చెరిగారు. ఇందులో భాగంగా... గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరిగిన ఘటనలపట్ల ప్రభుత్వం సిగ్గు పడాలని అన్నారు. ముచ్చుమర్రిలో ఘటన జరిగి 60 రోజులు అవుతున్నా.. ఆ బాలిక శవాన్ని ఇప్పటికీ కనిపెట్టలేకపోయారని ఆమె ఘాటు విమర్శలు చేశారు. %ూశ్రీంశీ =ముఃు% - దేశంలోనే అత్యంత సంపన్న మహిళ ఈమె.. టాప్ 10 లిస్ట్ ఇదే! ఇంత జరిగినా ఆ బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి హోంమంత్రి ఎందుకు వెళ్లలేదని ఆమె ప్రశ్నించారు. ఇక తాజా కలకలం గుడ్లవల్లేరు లోని ఇంజినీరింగ్ కాలేజీ హాస్టల్ లో రహస్య కెమెరాలు పెట్టారంటూ విద్యార్థులు ఆందోళన చేసిన ఘటనపైనా స్పందించిన రోజా... దర్యాప్తు చేయకుండానే, విచారణ జరపకుండానే అక్కడ ఏమీ జరగలేదన్నట్లుగా ఎస్పీ చెప్పడం దారుణమని అన్నారు. ఇదొక్కటే కాదని.. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కాలేజీల్లోనూ ర్యాగింగ్ విపరీతంగా పెరిగిందని.. నెల్లూరు నారాయణ కాలేజీలో ర్యాగింగ్ చేసి మెడికల్ విద్యార్థిని చంపేశారని.. కలిగిరి జే.ఎన్.టీ.యూ కాలేజీలో ర్యాగింగ్ కారణంగా ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని ఆమె వెల్లడించారు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలుపై ఉన్న శ్రద్ధ.. మహిళలకు రక్షణ కల్పించడంపై కూడా ఉంచాలన్నారు.

## హైదరాబాదీలు

ఉన్నతస్థాయి వర్గాలు అనే తారతమ్యాలు ఏమీ లేవు! ఎంత చెట్టుకు అంతగాలి.. ఎవరి స్థాయిలో ఎవరి ఆందోళన వారిది అని చెబుతున్నారు. అవును... హైదరాబాద్ లో ఇప్పుడు ఎక్కడ చూసినా హైడ్రా గురించిన చర్చే జరుగుతున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో... బిలియనీర్లు, మిలియనీర్లు, రాజకీయ నాయకుల సంగతి కాసేపు పక్కనపెడితే.. మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజలు ఇప్పుడు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారనే చర్చ తెరపైకి వచ్చింది. ఈ విషయంలో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ.. ఒక్కో వ్యథ అన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. ప్రధానంగా ఫుల్ ట్యాక్ లెవెల్ (ఎఫ్.టీ.ఎల్), బఫర్ జోన్ లోని నిర్మాణాలపై హైడ్రా విరుచుకుపడుతున్న నేపథ్యంలో... ఆ ప్రాంతాల్లో నివసించే ప్రజల్లో ఇప్పుడు సరికొత్త టెన్షన్ మొదలైందని అంటున్నారు. వీరిలో ఇప్పటికే కొంతమందికి వారం, పది రోజుల్లో ఇళ్లు ఖాళీ చేయాలంటూ హైడ్రా నుంచి నోటీసులు వస్తున్నాయని చెబుతున్నారు. అలా ఎప్పటి నుంచో ఉంటున్న ఇంటిని, రెక్కలు ముక్కలు చేసుకుని నిలబెట్టుకున్న నివాసాన్ని, ఇప్పటికీ ఈఎంఐలు కడుతున్న ఫ్లాట్ లను వారం రోజుల్లో ఖాళీ చేయమనే నోటీసులు వారికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని చెబుతున్నారు. ఇప్పటికీ చాలా మందికి నోటీసులు అందనప్పటికీ... మీడియాలో వస్తోన్న కథనాలు భయాందోళనకు గురిచేస్తున్నాయని చెబుతున్నారు! ఈ నేపథ్యంలో ఇప్పటివరకూ దుర్గం చెరువు చుట్టుపక్కల నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలకు సంబంధించి 240 మందికి.. కూకట్ పల్లి, బాలానగర్, చందానగర్, మేడిపల్లి ప్రాంతాల్లోని సరస్సుల సమీపంలో ఉన్న నిర్మాణాలకు సంబంధించి సుమారు 315 మందికి నోటీసులు అందజేశారని చెబుతున్నారు. దీంతో... వారిలో మెజారిటీ ప్రజల పరిస్థితి దారుణంగా ఉందని అంటున్నారు. వీరిలో రిటైర్డ్ అయ్యి.. వచ్చిన పీఎఫ్ అమౌంట్ తో ఒక ఫ్లాట్ కొనుక్కుని, రిటైర్మెంట్ లైఫ్ ని ప్రశాంతంగా గడుపుతున్న సీనియర్ సిటిజన్స్ ఉన్నారు... సుమారు 15 ఏళ్లుగా ఈఎంఐ లు కడుతున్న ఎంప్లాయిస్ ఉన్నారు... ఇటీవలే ఈఎంఐ పూర్తయ్యింది, ఇళ్లు పూర్తిగా సొంతమైందన్న ఆనందంలో ఉన్న వాళ్లూ ఉన్నారు.. రూపాయి రూపాయి కూడబెట్టి సెకండ్ హ్యాండ్ ఫ్లాట్ కొనుక్కున్నవాళ్లూ ఉన్నారు. ఇలా ఎంతో మంది ఇప్పుడు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని చెబుతున్నారు. ఇక్కడ ఒక్కొక్కరిదీ ఒక్కో కథ! వీరంతా నిన్నమొన్నటివరకూ తమ తమ సొంత ఇళ్లల్లో సంతోషంగా ఉంటున్న సమయంలో.. వారిపై ఉన్నపలంగా హైడ్రా పిడుగు పడిందని అంటున్నారు. దీంతో... తెలంగాణ ముఖ్యమంత్రి, హైడ్రా ఈ విషయంలో వీరి వీరి సమస్యలను పరిగణలోకి, సరైన పరిష్కారం చూపించాలని కోరుతున్నారు.

## ఎడతెరిపి లేని వర్షం..

# జనజీవనం అస్తవ్యస్తం



**ఏలూరు అర్బన్, విశ్వంవాయిస్ న్యూస్ :** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఏలూరు నగరం మొత్తం నీట మునిగింది. నగరంలో ఏ రోడ్డు చూసినా ఏది రోడ్డు, ఏది డ్రెయినేజీ తెలియని పరిస్థితిలో రెండు ఏకమై ఏరులా ప్రవహిస్తున్నాయి. నగరంలోని ఆర్ఆర్.పేట, పవర్‌పేట, కొత్తపేట, తంగెళ్లమూడి, అమీనా పేట, అశోక నగర్, పత్తేబాద, వన్ టౌన్ లోని లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం కావడంతో వాహనదారులు రోడ్డుపై వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అంతేకాకుండా ఇంచుమించు నగరంలోని అన్ని చోట్ల రోడ్లు, డ్రెయినేజీలు ఏకమై మురుగునీరు వర్షపు నీటితో కలిసిపోయి రోడ్లపై ప్రవహిస్తూ ఉండటంతో ప్రజలు నడిచి వెళ్లేందుకు కూడా తీవ్ర అవస్థలు పడ్డారు. అలాగే జిల్లా కేంద్ర ఆసుపత్రి ఆవరణలోకి నీరు చేరడంతో బకెట్లతో తోడి బయట పోయాల్సి వచ్చింది. డిఇఒ, రిజిస్ట్రేషన్, వ్యవసాయ శాఖ కార్యాలయంతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లోకి నీరు చేరింది. జిల్లాలో పాఠశాలలకు ఆలస్యంగా సెలవు ప్రకటించడంతో చాలామంది పాఠశాలలకు వెళ్లిపోయి, తిరిగి వచ్చేందుకు వర్షంలో నానా ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై వ్యాపారాలు చేసే చిరు వ్యాపారులు ఇంటికే పరిమితమయ్యారు. పత్తేబాద రైతు బజార్‌లో మోకాళ్ల లోతు నీరు చేరడంతో వినియోగదారులు కూరగాయలు కొనుక్కునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వ్యాపారులు కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. నగరంలో ఎక్కడ చూసినా కొత్త కొత్త భవనాలు, అపార్ట్‌మెంట్ల నిర్మాణం వల్ల డ్రెయినేజీపై ర్యాంపులు ఏర్పాటు చేసుకుని డ్రెయినేజీలు పూర్తిగా మూసివేయయడంతో సిల్ట్ తీసే అవకాశం లేక మురుగనీరు పారుదల మందగించింది. దీంతో వర్షపు నీరు త్వరగా డ్రెయినేజీలోకి, అక్కడి నుంచి ఊరి బయటకు వెళ్లే అవకాశం లేక నగరంలో కొద్దిపాటి వర్షం వచ్చినా మురుగునీరు రోడ్లపైకి వచ్చే పరిస్థితి ఉంది. జలదిగ్బంధనంలో నూజివీడు నూజివీడు టౌన్ : నూజివీడులో శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి నూజివీడు పెద్ద చెరువుకు గండిపడింది. పరిసర ప్రాంత ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని తాళ్ల సాయంతో సురక్షిత ప్రాంతానికి వెళ్లారు. నూజివీడు-విస్సన్నపేట రహదారిలో కిలోమీటర్ మేర నీరు ప్రవహిస్తుంది. నూజివీడు బైపాస్ రోడ్డుపై కిలోమీటర్ల మేర వరద నీరు ప్రవహిస్తుంది. ఈ వరద నీరు ప్రవాహంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఎస్పి ప్రతాప్‌శివకిషోర్ పరిశీలించారు. ఆయన ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. వరద ప్రవాహానికి నూజివీడు బైపాస్ రోడ్డులో కోళ్ల మేతతో వెళ్తున్న కాలువలోకి కొట్టుకుపోయింది. అక్కడే ఉన్న స్థానికులు లారీ డ్రైవర్‌ని రక్షించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. నూజివీడు ఆర్‌టిసి బస్టాండ్‌లో మోకాలు లోతు నీరు చేరింది. వరదల్లో చిక్కుకున్న ఒక వృద్ధుడిని ఎస్పి ప్రతాప్‌శివకిషోర్ రక్షించారు.ముదినేపల్లి అతలాకుతలం ముదినేపల్లి :భారీ వర్షం ముదినేపల్లి మండలాన్ని కుమ్మేసింది. రికార్డ్ స్థాయిలో కురిసిన వర్షంతో ముదినేపల్లి మండలం అతలాకుతలమైంది. రెండు రోజులుగా కురుస్తున్న కుంభవృష్టితో ప్రధాన రహదారులు, గ్రామాల్లోని అంతర్గత రోడ్లు మోకాళ్ల లోతు నీటితో నిండిపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర అవస్థలు పడ్డారు. పల్లపు ప్రాంతాల్లోని నివాసాల్లోకి, లోతట్టు కాలనీలోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ముదినేపల్లి అంబేద్కర్ నగర్‌లో ఇంటి గోడ కూలింది. గతంలో ఎన్నడూ కురువని విధంగా జిల్లాలో రికార్డు స్థాయిలో 17 సెంటీమీటర వర్షపాతం నమోదు కావడంతో మండల వ్యాప్తంగా ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగించే వీలు లేకుండా రోడ్లపై భారీ ఎత్తున నీరు చేరింది. దీంతో ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీగా వర్షం కురవడంతో జనజీవనం స్తంభించింది. కూలీలు, కార్మికులు ఇళ్లకే పరిమితమయ్యారు. మండలంలోని వణుదుర్రు వద్ద బిఎండి ఛానల్‌కు గండి పడింది. దీంతో 200 ఎకరాల వరి పైరు ముంపు బారిన పడ్డాయి. దీంతో రెవెన్యూ అధికారులు యుద్ధ ప్రాతిపదికన గండిని పూడ్చివేశారు. భారీ గాలులకు మండలంలోని పెద గొన్నూరులో ఐదు విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. మండలవ్యాప్తంగా పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు 20కి పైగా నేలకొరిగాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని మేజర్, మైనర్ డ్రెయిన్లు, ప్రధాన పంట కాలవలు ప్రమాద స్థాయికి చేరి ప్రవహిస్తున్నాయి. డ్రెయిన్లు పొంగి ప్రవహించటంతో పంట పొలాలు నీట మునిగాయి. గతంలో ఇంత భారీ వర్షం చూడలేదని జనం చెబుతున్నారు. డ్రెయిన్లు పూడికిపోవడం, పోల్ రాజ్ మురుగు కాలువ ఎదురుతన్నడంతో వర్షపు నీరు ఇంకాను నివాసాల ప్రాంతాల్లో రోడ్లపై భారీగా నిలిచి ఉంది.పొగాకు, మిరప నారు మడుల్లో వర్షపు నీరు జీలుగుమిల్లి :మండల వ్యాప్తంగా శుక్రవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. వర్షానికి రహదారులన్నీ జలమయమయ్యాయి. వాగులు, వంకల గుండా వరద నీరు వచ్చి చేరుతోంది. పలుచోట్ల వేసిన పొగాకు, మిరప నారు మడుల్లోకి నీరు వచ్చి చేరడంతో నీట మునిగాయి. వాయుగుండం ప్రభావంతో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఆదేశాలు జారీ చేయడంతో పొగాకు, మిరప నారు మడులు దెబ్బతింటాయని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు.పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు ముసునూరు :అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల వల్ల మండల పరిధిలోని ముసునూరు, చెక్కపల్లి, కాట్రేనిపాడు, లోపూడి, ఎల్లాపురం, బలివే, చిల్లబోయినపల్లి, వెంకటాపురం, కోర్లగుంట, బాసవరపాడు గ్రామాల్లో ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పదేళ్ల క్రితం ఏస్థాయిలో కురిసిందో మళ్లీ ఆ స్థాయిలో వర్షం కురిసిందని వయసు పైబడినవారు చెబుతు న్నారు. వర్షానికి వాగులు, వంకలు పొంగి పొర్లాయి.

## ఎడిటర్ వాయిస్


# వైద్యుల కొరత

వృద్ధులకు వైద్యం అందించే ప్రత్యేక డాక్టర్లను 'జీరియాట్రిషియన్' అంటారు. 60 సంవత్సరాల వయస్సు దాటిన వారిని సాధారణంగా వృద్ధులు లేదా ముసలివారుగా పరిగణిస్తారు. ఆ విధంగా చూస్తే మన దేశంలో సుమారు 20 కోట్ల మంది ముసలివారు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రపంచంలో అత్యధిక వృద్ధులు ఉన్న దేశాలైన జపాన్‌లో 28 శాతం, ఇటలీ 23 శాతం, అమెరికా 16 శాతంలో ఉన్నారు. ముఖ్యంగా వృద్ధాప్యం సమీపించే కొద్దీ అనేక అనారోగ్యాలకు గురవుతూ ఉంటారు. ముఖ్యంగా హైపర్ టెన్షన్ (బి.పి), డయాబెటిస్ (షుగర్), గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు సర్వసాధారణంగా కనిపించేవి. ఇటువంటి సందర్భంలో ఒక్కో జబ్బుకు కొన్ని రకాల మందులు వాడుతూ ఉంటారు. దీంతో అధికంగా డబ్బు ఖర్చు అవటంతో పాటు, సైడ్ ఎఫెక్ట్స్‌కి లోనవుతున్నారు. అదే జీరియాట్రిషియన్ అందుబాటులో ఉంటే తక్కువ ఖర్చుతో తక్కువ మందులు వాడుతూ ఉపశమనం పొందవచ్చు. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ ఆసుపత్రుల్లో జీరియాట్రిషియన్ పోస్టులు అందుబాటులోకి తేవాలి. ముఖ్యంగా మన దేశంలో వైద్య విద్య అభ్యసించే విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా ఈ వృద్ధుల వైద్యంపై దృష్టి సారించడం లేదు. చాలామందికి ఈ విద్య, వైద్యంపై అవగాహన లేదని తెలుస్తోంది. ఇటీవల కాలంలో వైద్యం కూడా వ్యాపారంగా మారిపోయింది. దీంతో అధికంగా డబ్బులు సంపాదించే ఉద్దేశంతో కొన్ని ప్రత్యేక వ్యాధులు పైనే దృష్టి సారించి, ఆయా చదువుల వైపే మొగ్గు చూపుతున్నారు. అమెరికా, బ్రిటన్, కెనడా వంటి దేశాల్లో జీరియాట్రిషియన్ డాక్టర్లలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆసుపత్రిలో ప్రత్యేక పోస్టులు ఏర్పాటు చేశారు. వాస్తవానికి మన దేశంలో నూటికి 9 మంది డాక్టర్లకు మాత్రమే వృద్ధుల అనారోగ్యాలపై అవగాహన ఉన్నది అని సర్వే తెలిపింది. వృద్ధులకు సంబంధించిన వైద్య చదువులు మన దేశంలో ఎక్కువగా ఉత్తర భారతదేశంలో అందుబాటులో ఉన్నాయి. మంగుళూరు, మణిపాల్, నాగాలాండ్ లోని గ్లోబల్ ఓపెన్ యూనివర్సిటీ, ఇగ్నో వంటి సంస్థలు వృద్ధులకు సంబంధించిన అనేక వైద్య చదువులు అందిస్తుంది. అంతేకాకుండా, 2018లో మన దేశంలో వృద్ధుల ఆరోగ్య సంరక్షణ కోసం ఏర్పాటైన వైద్యుల బృందం 'జీరియాట్రిక్ సొసైటీ ఆఫ్ ఇండియా' ఆధ్వర్యంలో సర్టిఫికెట్ కోర్సులు అందిస్తున్నాయి. మన దేశంలో చంటి పిల్లలతో సమానంగా వృద్ధులు ఉన్నా, చంటి పిల్లల వైద్యులు ఉన్నంత ఎక్కువగా, వృద్ధులకు డాక్టర్లు లేకపోవడం బాధాకరం. ఇకనైనా ఈ అసమతుల్యతను సరిదిద్దే చర్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలి. ఎందుచేతనంటే, ప్రస్తుత జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్న తరుణంలో దేశంలో వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. వారి ఆరోగ్య సమస్యలు తొలగించడానికి జీరియాట్రిషియన్ డాక్టర్ల అవసరం ఎంతైనా ఉంది. వైద్య కళాశాలలో జీరియాట్రిషియన్ కు సంబంధించిన ప్రత్యేక చదువులకుపై శ్రద్ధ చూపాలి. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో, గ్రామీణ, అర్బన్ క్లినిక్కులలో జీరియాట్రిషియన్ పోస్టులు వేయాలి. చంటి పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటామో అదేవిధంగా వృద్ధులనూ భద్రంగా చూడవలసిన బాధ్యత మనందరిది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# మహిళలపై పెరుగుతున్న హింస



గత పది సంవత్సరాలుగా మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాల గురించి ప్రధానమంత్రి మాట్లాడుతూనే వున్నారు. అయినా నేరాలు తగ్గకపోగా పెరుగుతూనే వున్నాయి. నేషనల్ క్రైమ్ బ్యూరో రిపోర్టు ప్రకారం మహిళలపై 2016లో 3,38,954బీ 2017లో 3,67,000బీ 2018లో 3,92,136బీ 2019లో 4,12,000బీ 2020లో 3,71,503బీ 2021లో 4,28,278బీ 2022లో 4,45,256 నేరాలు జరిగాయి. ఇవన్నీ పోలీసు స్టేషన్లలో రిజిస్టరైన కేసుల వివరాలు. 2016-2021 సంవత్సరాల మధ్య మహిళలపై నేరాలు 26.35 శాతం పెరిగాయి. 2021-2022 సంవత్సరాల్లో అత్యాచారాలు 7.1 శాతం పెరిగాయని ఈ రిపోర్టు తెలిపింది. గృహ హింస, కిడ్నాప్‌లు, దాడులు ప్రతి సంవత్సరం పెరుగుతూనే వున్నాయి. మహిళలపై జరుగుతున్న ఈ ఘోరాలకు పౌర సమాజం స్పందించడంతో కొన్ని చట్టాలు వచ్చాయి. 2012లో దేశ రాజధాని ఢిల్లీలో కదులుతున్న బస్సులో 23 ఏళ్ళ 'నిర్భయ'పై జరిగిన దారుణం తర్వాత ప్రజలు రోడ్లపైకి రావడంతో మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు, చట్టాలను మరింత కఠినతరం చేసేందుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జె.ఎస్.వర్మ నేతృత్వంలో ఒక కమిటీ ఏర్పడింది. వీరి సూచనలతో క్రిమినల్ లా (సవరణ) చట్టం 2013 అమలులోకి వచ్చింది. మహిళలపై కొత్త తరహాలో జరుగుతున్న వేధింపులు, నేరాలను నిర్వచించింది. శిక్షలను కఠినతరం చేసింది. అయినా నేరాలు పెరుగుతున్నాయి. బాలికలపై పైశాచికత్వం ఏడాదికేడాది పెరిగిపోతుంది. చిన్నారులపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు పోక్సో చట్టం వచ్చినా బాలికలపై నేరాలు తగ్గడంలేదు. 2018లో 37,798బీ 2019లో 45,270బీ 2020లో 45,591బీ 2021లో 51,863బీ 2022లో 61,303 మంది బాలికలపై నేరాలు జరిగాయి. గత ఐదు సంవత్సరాల్లో మొత్తం నేరాలు 2,51,825 కాగా, శిక్షలు పడినవి కేవలం 25,961 మాత్రమే. నేరగాళ్లకు శిక్షలు పడుతున్న తీరు 'బేటీ బచావో' నినాదాన్ని హేళన చేయడంలేదా! మహిళల, బాలికల జీవితాలను ఇలా అర్థాంతరంగా బలి తీసుకోవడానికి ప్రధాన కారణాలు సనాతన పురుషాధిక్య భావజాలం, ఆధునిక వ్యాపార విష సంస్కృతి, పెరుగుతున్న మతతత్వ భావాలలు, వీటిని పెంచి పోషిస్తున్న పాలకుల విధానాలు. స్త్రీల కంటే పురుషులు అధికమనే భావం మన సమాజంలో నరనరాన ఇంకిపోయింది. హక్కులు లేని జాతి స్త్రీలదనే హీన సాంప్రదాయం నేటికీ కొనసాగుతున్నది. చదువుకునే హక్కు కోసం, బాల్య వివాహాల రద్దు కోసం, వితంతు వివాహాల కోసం, ఆస్తి హక్కు కోసం, వరకట్న నిషేధం కోసం, అత్యాచారాల నిరోధం కోసం, చట్టబద్ధ రిజర్వేషన్ల కోసం, ఉద్యోగం, ఆరోగ్యం ఇలా జీవితంలోని ప్రతి అంశం కోసం మహిళ పోరాడి సాధించుకోవలసి వచ్చింది. మహిళలకు కొన్ని హక్కులు, చట్టాలు సాధించుకున్నా దురాగతాలు ఇంకా కొనసాగడానికి మూల కారణం మన సమాజంలో కొనసాగుతున్న భూస్వామ్య అవశేషాలు. విదేశీ పాలకులు, ఆ తర్వాత స్వదేశీ పాలకులు సమాజాన్ని పురోగతివైపు నడపడానికి కారణమైన భూ సమస్యను పరిష్కరించకుండా భూస్వామ్య వర్గాలతో రాజీ పడ్డారు. కాళ్ళు పాతళంలో ఆలోచనలు ఆకాశంలో వున్నట్లు ఆధునిక వ్యవస్థ గురించి కలలుగనమని ప్రజలకు పిలుపునిస్తున్నారు. వెనుకటి వ్యవస్థ దుర్లక్షణాల వల్ల మహిళలు, అట్టడుగు వర్గాల పట్ల వివక్ష, హింస, అవమానాలు కొనసాగుతునే వున్నాయి. వీటిని చట్టాల ద్వారా మాత్రమే పరిష్కరించలేమని, ఈ భావాలు కొనసాగడానికి మూల కారణాలను పరిష్కరించాలని జస్టిస్ భానుమతి 2017లో ఒక తీర్పు సందర్భంగా చెప్పిన విషయాలు అక్షరసత్యాలు. పాత భావాలు ఇంకా మన మనస్సు నుండి దూరం కాకుండానే విదేశీ వ్యాపార సంస్కృతి మన మెదళ్ళలోకి జొరబడింది. ప్రపంచీకరణ విధానాల పేరుతో స్త్రీని వ్యాపార సరుకుగా మార్చివేశారు. అందమైన, అశ్లీలమైన స్త్రీ బొమ్మల ద్వారా తమ సరుకులను అమ్ముకునే నీచ సంస్కృతి విచ్చలవిడిగా పెరిగింది. అశ్లీలత చట్టబద్ధమైపోతున్నది. అడ్వర్‌టైజ్‌మెంట్లు, సినిమాలు, సీరియళ్లు, రీల్స్, కామెడీ షోలు ఇలా అన్నింటా స్త్రీని అసభ్యంగా చూపడంతో పాటు, జుగుప్సాకరమైన ద్వంద్వార్థాల డైలాగులు నిత్యకృత్యమయ్యాయి. సోషల్ మీడియా ముఖ్యంగా యూట్యూబ్ చానెళ్లలో అశ్లీల వీడియోలు విచ్చలవిడిగా యువతకు అందుబాటులో ఉంటున్నాయి. 827 పోర్న్ వెబ్‌సైట్లను నిషేధించాలని 2015లోనే సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అన్ని రకాల పిల్లల అశ్లీల చిత్రాలను నిషేధించాలని 2016లో మరోసారి కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించాల్సి వచ్చింది. అయితే పోర్న్ హబ్ తాజా లెక్కల ప్రకారం 2019 తర్వాత ఆన్‌లైన్ పోర్న్ వీడియోలు చూసే వారి సంఖ్య వేగంగా పెరిగింది. మన దేశంలో 18 నుండి 24 ఏళ్ళ లోపు వున్న పిల్లలు 44 శాతం మంది ఈ పోర్న్ వీడియోలు చూస్తున్నారట! ప్రపంచంలో ఇలాంటి వీడియోలు చూస్తున్న వారిలో మన దేశం ప్రస్తుతం మూడో స్థానంలో వుంది. గత పదేళ్ళుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి భావజాలానికి పునాది మనుధర్మశాస్త్రం. ఈ అశాస్త్రం బోధించే నీతి స్త్రీ బాల్యంలో తండ్రి, యవ్వనంలో భర్త, వృద్ధాప్యంలో తండ్రి సంరక్షణలో పెరగాలని. మానవ సమాజంలో సగ భాగంగా వున్న స్త్రీలు ఇలా పరాన్న జీవులుగా వుంటే ఆ సమాజం ఎలా అభివృద్ధి సాధిస్తుంది? రాజుల కాలంలో రాజ్యాల ఆక్రమణలో భాగంగా పదుల సంఖ్యలో స్త్రీలను పెళ్ళిళ్లు చేసుకోవడం, పరాయి రాజ్య స్త్రీలను చెరచడం, వేశ్యలుగా, బసివినులుగా, జోగినులుగా మార్చి కామాంధులకు బలిపెట్టారు. కౌరవసభలో ద్రౌపదికి జరిగిన ఘోర అవమానాన్ని అటు పౌరాణిక నాటకాల్లో, ఇటు సినిమాల్లో, సీరియళ్లలో ఈనాటికీ చూపిస్తూనే వున్నారు. ఈ భావజాలం తలకెక్కిన మతోన్మాదులు పాలకులుగా మారి అదే నీచ పద్ధతులను అనుసరిస్తున్నారు. గుజరాత్‌లో బిల్కిస్‌బానోపై జరిగిన సామూహిక అత్యాచారం, మణిపూర్‌లో మహిళలను నగంగా ఊరేగించడం, జెఎన్‌యూ, ఇతర యూనివర్శిటీలలో అమ్మాయిలపై దాడులు, హింస ఇందులో భాగమే. ప్రశ్నించే ఆధునిక మహిళల పట్ల సోషల్ మీడియాలో జరిగే వేధింపులు, ట్రోలింగ్స్ ఆనాటి నీచ మనస్తత్వానికి ఆధునిక వికృత రూపాలు. బిల్కిస్‌బానో కేసులో నిందితులకు శిక్ష తగ్గించడమే కాకుండా, వారిని జైళ్ల నుండి హారతులు పట్టి పాలక పార్టీనే స్వాగతించిన తర్వాత మహిళల మాన ప్రాణాలను ఎలా కాపాడుతారు? 2023 ఎన్‌సిఆర్ నివేదిక ప్రకారం ఉత్తరప్రదేశ్‌లో మహిళలపై 56 వేల నేరాలు జరిగి మొదటి స్థానంలో వుండగా, 40,738 కేసులతో రాజస్థాన్, 39,526 కేసులతో మహారాష్ట్ర వరుస రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. నేరాలు జరిగిన తర్వాత కేసులు నమోదు చేయకపోగా బెదిరింపులు, పెద్దల పంచాయితీల పేరుతో బాధిత మహిళలను మరింతగా వేధిస్తున్నారు. మహిళా నేరాలపై వచ్చిన ఫిర్యాదులను సకాలంలో చార్జిషీట్ వేసి దోషులకు శిక్షలు వేయించడంలో కేరళ ఆదర్శంగా వుందని ఎన్‌సిఆర్ రిపోర్టు తెలిపింది. ఆ రాష్ట్రంలో నమోదైన మహిళా నేరాల కేసుల్లో 96 శాతం వాటికి చార్జిషీట్ సకాలంలో వేస్తున్నారు. మహిళలు, బాలికలపై ఘోరాలు జరిగినప్పుడు స్పందించడం కనీస మానవత్వం. ఆ మాత్రం ప్రజా స్పందన వుంది కాబట్టే ప్రభుత్వాలు కొంతైనా స్పందిస్తున్నాయి. కానీ వీటితోనే నేరాలను అరికట్టలేం. మూలమైన భూ సమస్య, వికృత వ్యాపార సంస్కృతి, మతతత్వ పాలక విధానాలను ప్రతిఘటించి, ప్రత్యామ్నాయ సంస్కృతి కోసం విభిన్న రూపాల్లో కృషి చేయడమే మహిళల మాన, ప్రాణాలకు నిజమైన రక్షణ.




# అహంభావనకు అహంకు తేడా ?



అహంభావన పడిపోయినప్పటికీ ఏది లయించకుండా ఉంటుందో అదే నేను. 'అహం' అనే పదం చేత చెప్పబడుచున్నది. మరి అక్కడా నేను అన్నాం. ఇక్కడా నేను అంటున్నాం. ఏమిటి ఈ రెంటికి తేడా? అక్కడిది 'అహంభావన' లేదా 'అహంవృత్తి'. ఇక్కడ చెప్పింది 'అహం'. ఈ అహమే తాను. అహంభావన అనేది అజ్ఞానంలో పుట్టింది. అహం ఎల్లప్పుడూ జ్ఞానంలో ఉండేది. అహంభావన అనేక ఇదంభావనల పుట్టుకకు ఆధారమవుతుంది. అహం అనేది ఏ భావనలు లేని భావశూన్య సద్భావస్థితి. అహంభావన జ్ఞానంతో నశించిపోయేది. అహం ఎట్టి నాశనం లేనిది. చావుపుట్టుకలు లేని నిత్య సత్యం. అహంభావన కర్తృత్వం, భోక్తృత్వం, ప్రమాతృత్వం (నేను తెలుసుకుంటున్నాను) వీటిని తనపై ఆపాదించుకుంటుంది. అహంకు కర్తృత్వం గాని భోక్తృత్వంగాని, ప్రమాతృత్వం గాని ఏమీ ఉండవు. ఈ అహం కేవలం నిర్లిప్తం. అహంభావన జననమరణ సంసార చక్రంలో ఇరుక్కోవడానికి కారణమౌతుంది. కాని అహంకు జననమరణాలనేవి ఉండవు. అది నిత్యం, శాశ్వతం. ఈ అహంను రమణమహర్షి 'తాను' అని పలుకుతూ ఉండేవారు. అందుకే ఆయన "నే నడంగినచోట 'నేనునేన'నుచు తానుగాదోచును తాను పూర్ణంబు" – అని. అహంభావన అణగినచోట నేను నేను అంటూ తాను స్వయంగా వ్యక్తమవుతుంది. తాను పూర్ణము అని. (చిత్ స్వరూపం. సత్స్వరూపం). రమణమహర్షి వద్దకు ఒక చిన్న బిడ్డతో సహా ఒక తల్లి వచ్చి, మహర్షికి నమస్కరించింది. ఆ బిడ్డ మహర్షిని చూచి తాతా తాతా అని పిలిచింది. దానికి తల్లి తప్పు అలా అనకూడదు అని బిడ్డను మందలించింది. అప్పుడు మహర్షి ఆమెతో, ఎందుకు ఆ బిడ్డని కోప్పడతావు? అందులో తప్పేముంది. అసలు సత్యాన్నే చెప్పిందే ఆ బిడ్డ. తా తా అంటే తాను తానే అనే. అహంభావన పడిపోతే మిగిలేది తాతా. పూర్వ కాలంలో బుర్రకథలు వినే ఉంటారు. "తందానా తందానా తాన తందనానా" అని పాడతారు తాన తానే తాన్ తానే తానే తాన్ తానే అనే పదాలు కలిసి పోయినవి అంతే. ఏ సత్యమైతే మోడరన్ ఫిజిక్స్కు మింగుడు పడలేదో అదే సత్యాన్ని పురాతన కాలంలో భారతదేశపు గ్రామీణ వీధులలో పెద్దగా చదువుకోని వారు, అక్షర జ్ఞానం కూడా లేని వారు అయిన కథకులు పాడుకుంటూ వుండేవారు. అంతా నశించిన దశలో ఏముందో తెలియటం లేదు. దేని నుండి ఈ ప్రపపంచం వచ్చిందో, దేనికారణంగా ఈ ప్రపంచం నిలిచిందో, ఎక్కడ ఇదంతా లయమౌతుందో తెలుసుకోలేక "సంథింగ్ అన్నోన్ ఈజ్ డూయింగ్" అని చెప్పి సైన్స్ వదిలివేసిన చోట భారతీయ వేదాంతం చెబుతున్నది.

ఎవ్వనిచే జనించు జగమెవ్వనిలోపల నుండు లీనమై
ఎవ్వనియందు డిందు పరమేశ్వరుడెవ్వడు మూలకారణం
బెవ్వడనాది మధ్యలయుడెవ్వడు సర్వముతానయైనవా
డెవ్వడు వాని నాత్మ భవునీశ్వరునే శరణంబు వేడెదన్.

సర్వము అహం వృత్తిలో లయమై పోగా ఆ అహంవృత్తి నశించిన చోట 'నేను నేను' అంటూ స్వయంగా 'తాను పరిపూర్ణ సద్రూప చైతన్యం ప్రకాశిస్తున్నది అని. ఇదే విషయాన్ని వీధులలో తిరిగే బుర్రకథ చెప్పేవారు పలుకుతున్నారు. ఇది నిజంగా బుర్రకథ కాదు, బుర్ర ఉన్నవాడి కథ, బుర్రలోని కథ, బుర్రలో ఉండాల్సిన కథ. మనస్సులోని సమస్త సంకల్ప వికల్పాలు ఆగిపోయిన తర్వాత, వీటిని తయారు చేసిన 'అహంభావన' కూడా నశించిపోయిన తర్వాత, శరదృతువులో మేఘాలు తొలగిన తర్వాత ఆకాశం ఎలా నిర్మలంగా కనిపిస్తుందో అలాగే అహంభావన అనే అజ్ఞాన మేఘాలు తొలగిన తర్వాత హృదయాకాశం నిర్మలంగా ఉంటుంది. అంతేకాదు ఏకంగా, అద్వయంగా, అఖండంగా, కేవలంగా, సత్ రూపంగా, చిత్ రూపంగా, ఆనంద స్వరూపంగా సమస్తము తానే అయి భాసిస్తుంది. అదే సచ్చిదానంద స్వరూప ఆత్మచైతన్యం. అదే బ్రహ్మం. ఇప్పటి వరకు కర్తగా, భోక్తగా, ప్రమాతగాఉన్న అహంభావన అన్ని భావనలను, అస్థిత్వాన్ని పోగొట్టుకొని కేవలం 'అహం'గా 'తాను'గా ఆత్మగా మిగిలిపోతుంది.




# వైద్యుడి (దు)స్థితి



కోల్‌కతా హత్యోదంతం నేపథ్యంలో జూనియర్ డాక్టర్ల నిరసనలు, చర్చల ద్వారా దేశవ్యాప్తంగా ఆసుపత్రుల్లో సిబ్బందిపై దాడుల అంశం తెరపైకి వచ్చింది. వైద్యులపై, ఆసుపత్రులపై దాడులు అనాదిగా వస్తున్నా, అవి మరింతగా ఆందోళనకర స్థాయిలో పెరగడం దేశవ్యాప్త సమస్యగా మా రింది. వీటిని అడ్డుకట్ట వెయ్యడం సమాజ ఆరోగ్యానికి తక్షణ అవసరం. ఈ సందర్భంగా నా వ్యక్తిగత అనుభవం చెప్తాను. ఆంధ్రా మెడికల్ కాలేజి, విశాఖ పట్టణంలో 1993లో నా ఎం.బి.బి.ఎస్ ఇంటర్న షిప్ పూర్తయిన వెంటనే పీజీ ఎంట్రన్స్ అయ్యి, జాయిన్ అయ్యే దాకా బయట ఒక ప్రైవేటు నర్సింగ్ హోమ్‌లో డ్యూటీ డాక్టరుగా జాయిన్ అయ్యాను. స్పెషలిస్టు డాక్టరు ఇచ్చిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం వైద్యమందేలా చూడడం, అత్యవసరమైతే వైద్యం మొదలు పెట్టి వారొచ్చే దాకా కొనసాగించడం, రెగ్యులర్ రౌండ్స్ వేసి రోగి స్థితిని రికార్డు చెయ్యడం లాంటి పనులు ఉండేవి. అదనంగా ఓపీ చూడడం, దెబ్బలకు కుట్లు వెయ్యడం లాంటివి ఉండేవి. అప్పుడు ప్రైవేట్ హాస్పిటళ్లు అక్కడక్కడా ఉండేవిగానీ కార్పొరేట్‌వి దాదాపు లేనట్టే. ఒకసారి పోర్టు నుండి ఒక యాక్సిడెంట్ కేసు వచ్చింది. మెడ వెన్నెముక విరిగింది. శరీరం కింద భాగం చచ్చుబడింది. న్యూరోసర్జన్ చూశారు. 'ఆపరేషన్ చెయ్యాలి, అయినా ఫలితం చెప్పలేం. హై రిస్కు. ఒప్పుకుంటే ఆపరేషన్ చేస్తాం' అన్నారు. వారు సరే అన్నారు. ఆపరేషన్ అయిన నాలుగో రోజు రోగి పరిస్థితి విషమించి ప్రాణం పోయింది. అలాంటి పరిస్థితిలో వెంటిలేటర్లు పెట్టడానికి, కొంత సమయం తీసుకోడానికి అప్పటికి ఆ సౌకర్యాలు ప్రయివేట్ నర్సింగ్ హోమ్‌లలో గానీ, ప్రభుత్వ ఆసుపత్రులలో గానీ లేవు. నేను డ్యూటీకి వెళ్లే సరికి, ముందున్న టీమ్ చావు కబురు రోగి బంధువులకూ, మాకూ అందజేసి నిష్క్రమించింది. మొదట అంతా శాంతంగానే ఉన్నారు. రెండు గంటల తర్వాత వాళ్ల బంధువులమంటూ ఓ గుంపు దిగింది. అరుపులూ, కేకలు. ఎవరేం మాట్లాడుతున్నారో తెలీదు. సిబ్బంది, మిగతా రోగులు బితుకు బితుకు. రక్షణ ఏముంటుంది? నేను మాత్రం వీలైనంత కూల్‌గా రోగి పరిస్థితి, దిగజారిన క్రమం అడిగిన వారికి చెప్తూనే ఉన్నాను. కొన్ని తలుపులు బద్దలు కొట్టారు. నన్ను కొట్టబోతే ఒక రోగి బంధువు అడ్డుకున్నాడు 'ఈ డాక్టరు సిన్సియర్‌గా వచ్చి బాగా చూసుకున్నారు. ఏమీ అన వొద్దు' అని. వాళ్ళ కోపం తగ్గాక వెళ్తూ వెళ్తూ 'మీరు కాబట్టి ఏమీ అనలేదు. ఇంకో డాక్టరైతేనా' అంటూ వెళ్లారు. నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు గానీ ఆ మూడు గంటల టెన్షన్ ఎప్పటికీ మర్చి పోలేనిది. అలాంటి టెన్షన్ ఉన్న వాతావారణంలో కూల్‌గా డ్యూటీ చెయ్యడం మానవ మాత్రుడికి సాధ్యం కాదు. కాబట్టి ఎప్పుడైనా వైద్య సేవలందించే వారికి పూర్తి భద్రతా వాతా వరణం ఉండాలి. సేఫ్‌గా ఉన్నామన్న భరోసా, ఏమైనా ప్రతికూల పరిస్థితి ఎదురైతే స్పందించి రక్షించ గల వ్యవస్థ ఉందన్న నమ్మకం ఉండాలి. రోగి బంధువులకు దైవంగా కనిపించిన వైద్యుడు దయ్యంగా కనిపించడానికి క్షణం పట్టదు. వారిని నిందించి ప్రయోజనం లేదు, వాళ్ళ మానసిక స్థితి వారిది. కాబట్టి వ్యవస్థే మారాలి. ప్రభుత్వాలు దాడుల్ని తీవ్రంగా పరిగణించి కఠిన చట్టాలు తేవాలి. ఆరోగ్యానికి నిధులు పెంచి రోగులకు వైద్య సౌకర్యాలు మెరుగు పర్చాలి. ఆసుపత్రుల్లో అధునాతన పర్యవేక్షణ పెంచడంతో పాటు, సున్నిత ప్రాంతాల్లో విజిటర్లను పరిమితం చెయ్యాలి. ఇక డాక్టర్లు, ఇతర సిబ్బంది రోగుల పట్ల సహానుభూతితో ఉండాలి. తగు సమయమిచ్చి ఓదార్పు చూపించాలి. పవిత్రమైన వైద్య వృత్తి సురక్షితమైతేనే సమాజానికి ఆరోగ్యం. సమాజంలో ఎవరి పాత్ర వారు పోషిస్తేనే అది సాధ్యం.

# ఆలివ్ ఆయిల్ వల్ల లాభాలు

ఆలివ్ ఆయిల్ కు గుండెకు సంబంధం ఉందని అంటున్నారు నిపుణులు.హార్వర్డ్ మెడికల్ స్కూల్ లో జరిగిన పరిశోదనలో ఎవరైతే 28 ఏళ్ల పాటు ఆలివ్ ఆయిల్ ను అర చంచా 1 /2 చంచా లేదా 7 గ్రాములు కంటే ఎక్కువ ప్రతిరోజూ తీసుకుంటూ ఉంటె ఇతరులతో పోలిస్తే వారిలో 19% మరణాలు తగ్గాయని తేలింది.ఎవరైతే ఆలివ్ ఆయిల్ తీసుకోలేదో వారిలో కొన్ని సమస్యలు తలెత్తినట్టు పరిశోదనలో తేలింది.

**ఆలివ్ ఆయిల్ అంటే ఏమిటి? :** పేరులోనే ఉంది కదా ఆలివ్ నుండి వచ్చే నూనె సహజంగా ఈ నూనెను అన్నం వండేటప్పుడు,లేదా సలాడ్ లోసర్దేటప్పుడు.ఆలివ్ ఆయిల్ ను వాడతారు. ఆలివ్ ఆయిల్ లో చాలా రకాలు అందుబాటులో ఉన్నాయి. ఎగ్స్ట్రా వర్జీన్ ఆలివ్ ఆయిల్,లేదా శుద్ది చేసిన ఆలివ్ ఆయిల్,లేదా రీ ఫైండ్ చేసిన ఆలివ్ ఆయిల్ కేవలం ఆలివ్ ఆయిల్ మాత్రం అందుబాటులో ఉంటుంది.వీటి అన్నిటిలో ఎగ్స్ట్రా వర్జీన్ ఆలివ్ ఆయిల్ మాత్రమే నాణ్యత ఉంటుందని రీ ఫైండ్ చేసిన,లేదా కేవలం ఆలివ్ ఆయిల్ లో కూడా నాణ్యత లేని నాసిరకం నూనెలు ఉన్నట్లు చెపుతున్నారు కాగా మిగిలి పోయిన ఆయిల్ ను మరీ నొక్కి తీసి మార్కెట్ కు తరలించడం కీలకం.

**ఆలివ్ ఆయిల్ నూనె ఆరోగ్యంగా ఉంచుతుందా? :** ఆలివ్ ఆయిల్ నూనెలో చాలా రకాల ప్రమాదాలు తగ్గించేందుకు సహాయ పడుతుంది. వీటన్నిటి వెనక ఒకటే తత్వం వోనో అన స్యాచురేటేడ్ ఫ్యాటీ యాసిడ్ వంటివి సంపూర్ణంగా ఉంటాయి. శరీరం లో ఉన్న పాడై పోయిన కొలస్ట్రాల్ శాతం తగ్గించడం.లో ఆలివ్ ఆయిల్ కీలక పాత్ర పోషిస్తుంది. అత్యధిక కొలస్ట్రాల్ లేదా మంచి కొలస్ట్రాల్ స్థాయి లో ఉన్నందున చాలా రకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది.అని వివరించారు ఒక అధ్యయనం లో తేలిన విషయం ఏమిటి అంటే యాంటీ ఆక్సిడే టివ్ పై ప్రామాదం ఏర్పడ



వచ్చు.అధ్య యనంలో ఎవరైతే ఎక్కువగా ఆయిల్ ను వినియోగించారో వారిలో గుండె సంబంధిత అనారోగ్యం మరణాలు19% ఉండగా. తీవ్రత తక్కువ స్థాయిలో 17% మాత్రమే ఉన్నాయని నిపుణులు నిర్ధారించారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం/ సెప్టెంబర్/1/2024




www.viswamvoice.com



### చైర్ పర్సన్ ఆధ్వర్యంలో

## కమిషనర్ రాముకు సత్కారం

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట మున్సిపల్ కమిషనర్ గా 7నెలలు పాటు ఉత్తమ సేవలు అందించి బదిలీ పై గ్రేటర్ విశాఖకు జోనల్ కమిషనర్ గా వెళ్తున్న బి.రామును మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి,కోప్షన్ సభ్యులు రెడ్డి రాజాబాబు, వైకాపా కౌన్సిలర్లు శనివారం ఘన సత్కరించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి మాట్లాడుతూ కమిషనర్ రాము వివాద రహితుడుగా మంచి పేరు సంపాదించారన్నారు.అతి తక్కువ సమయంలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించి మెరుగు పరిచారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు ఎర్నెన ప్రభావతి, మందపల్లి రవికుమార్,శెట్టి కళ్యాణి, మెండు బాపిరాజు, నాయుడు లక్ష్మీ సౌజన్య, అమలదాసు లక్ష్మీ, నీలం దుర్గ, పిల్లి శ్రీనివాసు,వైస్సార్సీపీ నాయకులు శెట్టి నాగేశ్వరరావు, సాధనాల శివ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

### 23వ వార్డులో

## సామాజిక పించన్లు పంపిణీ



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఫించన్‌లు పంపిణీలో కూటమి ప్రభుత్వం రికార్డు సృష్టించిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొన సత్యనారాయణ తెలిపారు. గత ప్రభుత్వాలు హంగామా చేసేవాని ఇప్పుడు కూటమి ప్రభుత్వం చరిత్ర లో లేని విధంగా నెలలో ఒక రోజు ముందే పంపిణీ చేపట్టడం విశేషమన్నారు. మండపేట సైదాల్లిపేట 23వ వార్డులో ఆ వార్డు టిడిపి ఇన్ ఛార్జ్ బొడ్డు రామ కృష్ణ నేతృత్వంలో శనివారం తెల్లవారు జామున 4 గంటలకే పింఛనులు లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. వర్షం లక్ష్యానికి అడ్డు కాదని నిరూపించారు. బొడ్డు రామకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే వేగుళ్ళ ఆదేశాలతో తెల్లవారు జామున పంపిణీ చేశామన్నారు.మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయం వీ అర్ ఓ రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

### పేద ప్రజల సంక్షేమమే

## కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**పి గన్నవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్య నారాయణ అన్నారు. పి.గన్నవరం మండలంలోని లంకల గన్నవరం గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కొల్లు రవీంద్ర అనే యువకుడికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10,000 పెన్షన్‌ను పి.గన్నవరం నియోజకవర్గ తేదేపా కన్వీనర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ నామన రాంబాబుతో కలిసి ఎమ్మెల్యే గారు అందజేశారు. కొల్లు రవీంద్ర అనే యువకుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని సకాలంలో అతడికి పెన్షన్ మంజూరు చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే సత్యనారాయణకు తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నాగుల్లంక గ్రామంలో కూడా లబ్ధిదారులకు పెన్షన్ వారు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, ఎంపీడీవో భారతి, ఎంపీటీసీ సమైక్య అధ్యక్షులు ఆదిమూలం సూర్యనారాయణ. ఎంపీటీసీ అవనిగడ్డ సత్తిబాబు, జనసేన మండలాధ్యక్షుడు సాదనాల వెంకట సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి వాసంశెట్టి కుమార్, తెదేపా గ్రామ శాఖ అధ్యక్షుడు లంకె చిరంజీవి, జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు యర్రంశెట్టి రమణ, నాయకులు తాటికాయల శ్రీనివాసరావు, మల్లాడి గోపి, యర్రంశెట్టి బుజ్జి, నాగుల్లంక సర్పంచ్ యల్లమెల్లి కృష్ణవేణి చిట్టిబాబు, పాలూరి ఫణి, పితాని ఏడుకొండలు, నూకల విశ్వేశ్వరరావు గ్రంధి వెంకటేశ్వర రావు, పితాని వెంకటేశ్వర రావు, గ్రంధి చిట్టిబాబు గ్రంధి నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు.

### డైవర్షన్ పాలిటిక్స్ నడపడంలో

# చంద్రబాబు నాయుడు సిద్ధహస్తుడు



- ఈవీఎంలు మ్యానిపులేషన్ చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం
- గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ జరపాలి
- మూడు నెలల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన చంద్రబాబు నాయుడు
- ఉచిత ఇసుక పంపిణీ ఎక్కడ
- ఆవ భూముల వ్యవహారంలో డబ్బులు ఎవరి ఖాతాలకు వెళ్ళాయో నిగ్గు తేల్చాలి
- మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ డిమాండ్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఈవీఎంలు మ్యానిపులేషన్ చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మాజీ ఎం.పీ మార్గాని భరత్ రామ్ ఆరోపించారు. శనివారం రాజమహేంద్రవరం మార్గాని ఎస్టేట్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరు శ్రీనివాస్ నగర పార్టీ అధ్యక్షులు అడపా శ్రీహరి మహిళా విభాగం నగర అధ్యక్షురాలు మార్త లక్ష్మి నక్క శ్రీ నగేష్ తదితరులతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఎన్నికలలో ఈవీఎంలు మ్యానిపులేషన్ చేసి అధికారంలోకి వచ్చిన విధానంపై చర్చ జరుగుతుందని అన్నారు. ఎన్నికలు అయిన తర్వాత 45 రోజులు ఈవీఎం లను భద్రపరచవలసి ఉండగా ఎన్నికల నియమావళి ని తుంగలో తొక్కి ఈవీఎం లను, స్లిప్పులను నిర్వీర్యం చేశారని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ఎంపీలను కొనుగోలు చేసి రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనల నుంచి ప్రజలను పక్కదో పట్టిస్తున్నారని అన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ నడపడంలో చంద్రబాబు నాయుడు సిద్ధహస్తుడని పేర్కొన్నారు. ఈవీఎంలను 12 గంటలు ఉపయోగించిన తర్వాత 99% బ్యాటరీ తగ్గుతుందని అయితే 21 రోజుల తర్వాత 99 శాతం ఈవీఎంలలో బ్యాటరీ రీఛార్జ్ ఏ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. సీసీ కెమెరాల ఫుటేజ్ పై టిడిపి నాయకులు సమాధానం చెప్పడం లేదని పేర్కొన్నారు.రాష్ట్రంలో జరిగిన ఎన్నికలు పారదర్శకంగా జరగలేదని విమర్శించారు. ప్రజాస్వామ్య దేశం అని చెబుతున్న భారతదేశంలో ఈవీఎంల మాన్యుప్లేట్ చేసి ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం దారుణం అన్నారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ హాస్టల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం పై సమగ్ర వచారణ జరపాలని డిమాండ్ చేశారు. గుడ్లవల్లేరు సంఘటనను పక్కదారి పట్టించేందుకు ముంబాయి నుంచి పెయిడ్ ఆర్టిస్ట్ కాదంబరిని తీసుకొచ్చి సంఘటనను ప్రక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. 300 మంది విద్యార్థినులు తమకు జరిగిన అన్యాయంపై వెలుగెత్తి ప్రశ్నిస్తుంటే కాలేజీ యాజమాన్యం, ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నా కాంటిన్ లో నిర్వహణ లోపభూయిష్టంగా ఉందని అన్నారు. డ్రైనేజీలో నీటితో ప్లేట్లు కడుగుతున్నారని వివరించారు. నూజివీడు ట్రిబుల్ ఐఐటీ హాస్టల్ లో భోజనం సౌకర్యం బాగాలేదని అన్నారు. ప్రభుత్వ స్కూల్లో విద్యావ్యవస్థ నిర్వీర్యం అయ్యిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విష జ్వరాలతో, కలుషిత ఆహారంతో అనారోగ్యం పాలవుతున్నారని వివరించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్ అందించే వారిని తెలిపారు. చంద్రబాబు నాయుడు పాలనలో విద్యార్థులకు కుళ్ళిన కోడిగుడ్లు అందజేస్తున్నారని విమర్శించారు. హాస్టళ్లల్లో నాసిరకం ఆహార పదార్థాలు అందించి అద్వానంగా తయారు చేశారని అన్నారు. చంద్రబాబు మూడు నెలల పాలన అస్తవ్యస్తంగా తయారైందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల వ్యవహారంలో మీడియాను ఎందుకు ప్రవేశించకుండా అడ్డుకున్నారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు చంద్రబాబు నాయుడు నిర్వాహకం వల్లే డ్యాం కు నష్టం వచ్చిందని కేంద్ర కమిటీ నిర్ధారించిందని తెలిపారు. దీనిని పక్కదారి పట్టించేందుకు పోలవరం కు సంబంధించిన ఫైల్స్ దగ్ధం అయినట్లు నాటకం ఆడి అమాయకులైన ఇరిగేషన్ అధికారులను సస్పెండ్ చేశారని తెలిపారు. ఒక విషయాన్ని కప్పిపుకోవడం కోసం డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మున్సిపల్ కాంట్రాక్టర్ల నుంచి 5 శాతం కమిషన్ అడుగుతున్నాడని ఆరోపించారు. ఆవ భూముల వ్యవహారంలో డబ్బులు ఎవరి ఖాతాలో పడ్డాయో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. తమ హయాంలో రాజమండ్రిలో లాలాచెరువు వద్ద పది కోట్లు విలువ గల ఇసుకను నిల్వ చేసామని ఆ ఇసుక ఎక్కడికి వెళ్లిందని ప్రశ్నించారు. ప్రస్తుతం కృత్రిమ కొరత సృష్టించి ఇసుకను ప్రజలకు అందుబాటులో లేకుండా చేసి యూనిట్ ఇసుక 6 వేల రూపాయలకు అమ్ముతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఉచిత ఇసుక హామీ ఏమయిందని ప్రశ్నించారు. అవినీతి జరిగితే గొంతెత్తి ప్రశ్నిస్తామని అన్నారు. ఈవీఎం లను మ్యానిపులేషన్ చేసి నెగ్గిన ఎమ్మెల్యే, ఈ .వీ.ఎం మ్యానిపులేషన్ చేసి నెగ్గిన ముఖ్యమంత్రి అని పిలుస్తామని అన్నారు. ఇదే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు అడప శ్రీహరి, వైసీపీ మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి,వైసిపి నాయకులు నక్క శ్రీ నగేష్,మజ్జి అప్పారావు, వాసంశెట్టి గంగాధరరావు, బిల్డర్ చిన్న, మజ్జి అప్పారావు,ఎన్వి శ్రీనివాస్, కదలి వెంకటేశ్వరరావు,గణేష్, వట్టికూటి కృష్ణవేణి, రేగుళ్ల భాల శ్రీధర్,కొమ్మజి దుర్గారావు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల -మృత్యువలయాలా..?

### రాష్టంలో ఎక్కడ విన్నా ఒక్కటే వార్త ఎక్కడ చూసిన హాస్టల్ లో కలుషిత ఆహారం

### చదువులా - చావులా.. 79 మంది విద్యార్థినులకు అస్వస్థత

### ముగ్గురు విద్యార్దులకు ప్రాణాపాయ పరిస్థితి

### జామిగుడ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘటనకు కారణమైన వారిని కఠినచర్యలు తీసుకోవాలి

### సమగ్ర ధర్యాప్తు నిర్వహించాలి : పీ.డి.ఎస్.యు రాష్ట ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక పీ డి ఎస్ యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యాలయం మావోభవన్లో సమావేశం జరిగింది. దీనిలో పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని దుంబ్రిగుడ మండలం జామిగుడ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం కారణంగా 79 మంది గిరిజన విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మొత్తం 520 మ%శీ%ది విద్యార్థులు వున్నారని అన్నారు. శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో కోడి గుడ్డు, రసంతో భోజనం తిన్న కొద్ది సేపటికే వికటించడంతో విద్యార్థినులు వాంతులు చేసుకున్నారని ,వీరిలో 61 మందిని హుటాహుటిన అరకులోయ ప్రాంతీయ ఆస్పత్రికి తరలించి వైద్యసేవలు అందించినట్లుగా సమాచారం వచ్చిందని,వీరిలో 7వ తరగతి చదువుతున్న సౌజన్య, 6వ తరగతి చదువుతున్న ఎస్.దీవెన, 8వ తరగతి చదువు తున్న జెస్సీల పరిస్థితి విషమంగా ఉంది కనుక వీరికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని,రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గిరిజనపట్ల చిన్న చూపు వ్యవహారిస్తుంది.వరుసగ కొంత కాలాల వ్యవధిలోనే ఆహారం కలుషితం జరిగిందంటే ఐటీడీఏ అధికారులు పర్యావేక్షణ లోపం వల్ల ఇటువంటి సంఘటనలు పునవృతం అవుతున్నాయి. వనం – మనం కార్యక్రమాలు మీద వున్న దృష్టి పెడుతున్న సిఎం చంద్రబాబుకి సంక్షేమ హాస్టల్ మీద లేకపోవటం సిగ్గుచేటు.మొక్కలకు ఈచే విలువ విద్యార్థుల ప్రాణాలకు ఇవ్వరా..? 76 సంవత్సరాల స్వాతంత్ర్య భారత దేశం లో కేవలం ప్రభుత్వాలు ప్రపంచ ఆదివాసి ధినోత్సవాలు జరిపి భారీ ప్రచార ఆర్భాటాలు పరిమితం అవుతున్నారు తప్ప నాగరికత అభివృద్ధి చెందుతున్న అమాయక గిరిజన విద్యార్థులు చావులు వరుసగా జరుగుతున్నాయి అంటే ఇవీ ప్రభుత్వ హత్యలు కావా? రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనల కోసం ఇప్పటికైనా స్పందించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , గిరిజనశాఖ మంత్రి సంధ్యారాణి గానీ నోరుమెదపకపోవడము, విద్యార్థులపట్ల వారికి వున్న చిత్తసుద్ధి అర్ధం అవుతోంది అని, జరిగిన సంఘటనలమీద పీడిఎస్‌యు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం ఖండిస్తుందని అన్నారు. కార్యక్రమంలో పీడిఎస్‌యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు కె.భానుప్రసాద్, జిల్లా నాయకులు దినేష్ ,విక్రమ్ ,రోహిత్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలపై చర్చ... మెయిన్ రోడ్ దారుణం

- వల్లూరి, నాళం,సంక వారి వీధుల్లో రద్దీ
- నివాస ప్రాంతాల్లో వాణిజ్య అనుమతులు ఎలా ఇచ్చారు?



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేటలో అర్‌బి బంగ్లా సమీపం లో వున్న మునిసిపల్ షాప్‌లు రోడ్ మార్జిన్ ను ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తుంటే అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కౌన్సిలర్ యరమాటి గగరాజు ప్రశ్నించారు.మండపేట కౌన్సిల్ సమావేశం లో ఈ అంశం చర్చ కు వచ్చింది. గత కౌన్సిల్‌లో తను ప్రశ్నించిన విషయాన్ని ప్రస్తావించారు.ఈ దశలో తొలుత మెయిన్ రోడ్డు,కేపి రోడ్ ఆక్రమణల తొలగింపు చేపట్టాలని కొందరు, అన్ని వీధుల్లో చేపట్టాలని ఇంకొందరు కౌన్సిలర్‌లు తమ అభిప్రాయాలు వెల్లడించారు.ఎమ్మెల్యే స్పందిస్తూ ఆక్రమణల తొలగింపు కు తాను గతం లో ప్రతిపాదన చేశానని ఇక్కడున్న అందరూ రాజకీయ నేతలు తనతో సహా ఆక్రమణలు డ్రైనేజీ వరకు తొలగించుకుని అప్పుడు పట్టణంలో చేపట్టాలని అన్నానన్నారు. దీనికి కట్టుబడి వున్నానని స్పష్టం చేశారు.ఎలాంటి సిఫార్సులు లేకపోతే అధికారులు నిమిషాల్లో క్లియర్ చేస్తారని పేర్కొన్నారు.దీనికి కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ స్పందించి తాము దీనికి సిద్ధమని చిత్త శుద్ధి తో ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్ చంద్రు సుబ్బారావు చౌదరి మాట్లాడుతూ గతంలో ఎన్నో సార్లు తాను చెప్పానని, దాసి రెడ్డి వీధిలో నివాస ప్రాంతంలో వాణిజ్య షాపులు నిర్వ హిస్తుంటే అధికారులు మమ్ముళ్లు తీసుకొని అను మతులు ఇచ్చారని ఆరోపించారు.వల్లూరి వారి వీధి, సంకా, నాళం వారి వీధులు పరిస్థితి దీనికి అద్దం పడుతుందని ఎద్దేవా చేసారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ హైదారాబాద్‌లో హైడ్ర వైపు దేశం చూస్తుందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూల్చి వేతలను సమర్ధిస్తున్నారని పేర్కొన్నారు.ఇక్కడి పరిస్థితికి అనుగుణంగా డ్రైన్ ల ఆక్రమణలు తొలగించాలని పేర్కొన్నారు.దీనిపై అధికారులు ఒక నివేదిక సిద్ధం చేసి కౌన్సిల్ కు తీసుకొని రావాలని కోరారు. మండపేట లో జ్వరాలు విపరీతం గా వున్నాయని కౌన్సిలర్ కాళ్ళకురి స్వరాజ్య లక్ష్మి ఆరోపించారు.మునిసిపల్ కుళాయి మంచి నీరు తనిఖీ చేస్తున్నారా అంటూ ప్రశ్నించారు.

### త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా

## తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

### పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

### బ్లూ కోట్ -రక్షక్ మొబైల్ లొకేషన్ మార్చుకుంటూ అప్రమత్తంగా తిరుగుతూ కంట్రోల్ రూమ్‌కు తెలియపరచాలి


### ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పెంచాలి

### తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** శనివారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహకిషోర్ రాజమండ్రి స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసినారు.ఈ తనిఖీ నిమిత్తం విచ్చేసిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ కి త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ వి. అప్పారావు ఘన స్వాగతం పలికారు. ఈ తనిఖీలలో భాగంగా పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల పరిసరాలను, రిసెప్షన్ కౌంటర్ మరియు స్టేషన్లో గల వివిధ రికార్డులను పరిశీలించి,నమోదైన గ్రేవ్ కేసులపై ఆరా తీసినారు. అనంతరం కేసులకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చినారు. పోలీస్ స్టేషన్ల లోగల సీసీ కెమెరాలను పరిశీలించి వాటి పనితీరుపై ఆరా తీసినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినటువంటి గ్రేవ్ కేసులలో పురోగతి సాధించాలని, శాంతి భద్రతలకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలని, అలాగే మద్యం, గంజాయి, నాటుసారా అక్రమ రవాణను నియంత్రించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ మరియు రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందితో ముఖాముఖి మాట్లాడుతూ... సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురా వాలని, వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటా నని హామీ ఇచ్చినారు.



## హిడెన్ కెమెరాలు అమర్చిన దోషులను కఠినంగా శిక్షించాలి

### పీడీఎస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్దు



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** రామచంద్రపురం కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల గర్ల్స్ హాస్టల్ వాష్ రూమ్స్‌లో హిడెన్ కెమెరాలు బయటపడ్డాయి. సదరు కాలేజీలో చదువుతున్న విద్యార్థులే సీనియర్స్ కొంతమంది సహాయంతో గర్ల్స్ హాస్టల్ వాష్ రూమ్స్‌లో కెమెరాలను అమర్చినట్టు విషయం వెలుగులోనికి వచ్చింది. ఈ విషయం యాజమాన్యానికి వారం రోజుల క్రితమే విద్యార్థులు తెలియజేసినప్పటికీ యాజమాన్యం ఈ సంఘటన పైన ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పటికీ పోలీస్ కంప్లైంట్ కానీ సదరు వ్యక్తుల మీద ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం అనేది ఆశ్చర్యాన్ని గురి చేస్తుంది. దీనిలో కేవలం సీనియర్ విద్యార్థుల ప్రమేయమే ఉందా లేదా యాజమాన్యం,అక్కడ పనిచేసే వ్యక్తుల యొక్క ప్రమేయం ఉందా అనే విషయానికి సంబంధించి సమగ్ర విచారణ జరిపించాలి. ఈ సంఘటన పౌర సమాజాన్ని దిగ్భ్రాంతికి గురి చేసే విధంగాను, అత్యంత పతనమైన దిగుజారుడు సామాజిక పరిస్థితులకు నిదర్శనంగా ఉంది.ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. కాబట్టి ప్రభుత్వం కృష్ణాజిల్లా గుడ్ల వల్లేరు ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై తగిన చర్యలు చేపట్టాలని, దోషులను కఠినంగా శిక్షించాలని,స్త్రీలను ఆటవస్తువుగా చూసే వాతావరణం ఏర్పాడడానికి కారణమవుతున్న పోర్నోగ్రఫీ,డ్రగ్స్, ఆల్కహాల్‌ను పూర్తిస్థాయిలో బ్యాన్ చేయాలని,సెన్సార్ బోర్డు ఆధారంగా స్త్రీ ను సినిమాల లోను, సీరియస్‌లోను అసభ్యంగా చూపించే చర్యలకు అనుమతులు ఇస్తున్న ప్రభుత్వం వైఖరిని మార్చుకోవాలని, విద్యార్థులకు భద్రతను కల్పించాలని, పిడిఎస్యు రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తుంది.

## బత్తుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

### రక్తదాతలకు అభినందన సర్టిఫికెట్లు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు తెలిపారు. శనివారం రాజానగరం రాయల్ కన్వర్షన్ హాల్లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో ఎన్డీఏ నాయకులు తదితరులు రక్తదానం చేసి, బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు రక్తదాతలను అభినందిస్తూ వారి చేతుల మీదుగా అభినందన సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల దంపతులు మాట్లాడుతూ మనం చేసే రక్తదానం మరొకరు ప్రాణాన్ని కాపాడుతుందని, ప్రతి ఒక్కరు రక్తాన్ని దానం చేసి ఆరోగ్యవంతులుగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన, భాజపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్లీన్ ఆంధ్ర- గ్రీన్ ఆంధ్రాయే అందరి లక్ష్యం: బత్తుల

### నియోజకవర్గంలో లక్ష మొక్కల పంపిణీ



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో క్లీన్ ఆంధ్ర - గ్రీన్ ఆంధ్రాయే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని బత్తుల పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1 ఆదివారం రాజానగరం నియోజకవర్గంలోని కోరుకొండ రాజానగరం సీతానగరం మండలాల్లో లక్ష మొక్కల పంపిణీ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మానవ మనుగడకు మొక్కలు ఎంతగానో దోహదపడతాయని, కాలుష్య నియంత్రణతో పాటు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందజేసి భావితరాల జీవన ప్రమాణం మెరుగుపరుస్తాయన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వాములై క్లీన్ ఆంధ్ర- గ్రీన్ ఆంధ్రాయే లక్ష్యం ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు.

### అనారోగ్యంతో హాస్పిటల్లో ఉన్న వ్యక్తికి పెన్షన్ అందజేత



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపు దేవపురం గ్రామానికి చెందిన వెంప ఏడుకొండలు అనారోగ్యం కారణంగా రాజమండ్రి వాసవి హాస్పటల్లో చికిత్స పొందుతున్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది వెంకటేష్ మరియు సీతానగరం మండలం తెలుగుదేశం సోషల్ మీడియా కన్వీనర్ పుక్కాల శ్రీనివాసు హాస్పిటల్‌కి వెళ్లి ఎన్టీఆర్ పెన్షన్ భరోసా అందజేశారు.

# ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం..

## కౌన్సిల్‌లో ఎమ్మెల్యే వేగుళ్ళ...



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తుందని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు స్పష్టం చేశారు.మండపేట పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం శనివారం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి అధ్యక్షతన జరిగింది. ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఎమ్మెల్యే వేగుళ్ళ, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు హాజరయ్యారు. సభలో ఇద్దరు నేతలు చిరు నవ్వులు చిందిస్తూ వాదోపవాదాలు లేకుండా సభను సాఫీగా జరగనిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో 60 లక్షల మందికి ఫించన్ లు పెంచి ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వం దే అన్నారు.ఈ వేళ వర్షం లోనూ అత్యధిక శాతం పెంచన్లు పంపిణ చేశామన్నారు. గత ప్రభుత్వ హయంలో నిర్లక్ష్యం కు గురైన టిడ్కో అపార్ట్మెంట్లపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు.రుణాల రద్దు పై చంద్ర బాబు కు నివేదిక ఇచ్చినట్లు వెల్లడించారు. త్వరలో రద్దు చేస్తారని పేర్కొన్నారు. మూడు నెలలకు ఒకసారి ఫించన్ ఇచ్చే విధానాన్ని తిరిగి పునరుద్దరిస్తున్నట్లు తెలిపారు.నియోజకవర్గంలో అర్ అండ్ బి తో బాటు అన్ని రోడ్ లు అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.వైఎస్ఆర్ ప్రభుత్వ హయంలో నాణ్యత లేని రోడ్‌లు వేశారని విమర్శించారు. అన్నా క్యాంటీన్‌లు అరభించమని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో హామీలన్నీ అమలు చేస్తామని పేర్కొన్నారు. తొలుత ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.వాటిని అమలు చేయడం అధికార పక్షం భాధ్యత అన్నారు.ప్రశ్నించడం ప్రతిపక్ష బాధ్యతని పేర్కొన్నారు.నీకు 15, నీకు15, నీకు 15 అంటూ సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ అవుతుందని చలోక్తి విసిరారు. ఏవి పదిహేను వేలు అంటూ ప్రశ్నించారు. 50 ఏళ్ల కే బీసీ లకు ఫించన్ హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. టీడ్కో రుణాలు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వాలంటీర్ ల పై ప్రభుత్వ విధానం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ పెద్దల సభ (విధాన సభ) లో తోట త్రిమూర్తులు వున్నారని అక్కడ ఈ విషయాలు ప్రస్తావిస్తే పెద్దలు చంద్రబాబు, పవన్ సమాధానం ఇస్తారని తెలిపారు.

## మంత్రి సుభాష్‌పై నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదు

### భారతీయ జనతా పార్టీ స్టేట్ ఎస్సీ జోనల్ ఇంచార్జ్ పలివెల రాజు



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జ్ పలివెల రాజు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన జగనన్న కాలనీ నిర్మాణ అవినీతిపై స్పందిస్తూ, రామచంద్రపురం నియోజవర్గంలో రామచంద్రపురం అర్బన్ కి సంబంధించిన వెల్ల సావరం జగనన్న కొలనీకి సంబంధించిన ఇసుక దోపిడికి పాల్పడ్డారని ప్రసార మాధ్యమాల ద్వారా కొంతమంది నాయకులు ఆరోపణలు చేస్తున్నారు అని, ఈ విషయంపై సంబంధించిన అధికారులు స్పందించి పోలీసు వారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగినది. పోలీసు వారు ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్, నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ చేయుచున్నాము అని ఎలక్ట్రానిక్ మీడియా మరియు పత్రిక మాధ్యమాల ద్వారా తెలియజేయడం జరిగింది.ఇది ఇలా ఉండగా కొంతమంది వైకాపా నాయకులు తమ రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ పై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ మీ కుటుంబానికి గత 30 సంవత్సరాలుగా రాజకీయ భవిష్యత్తు ఇచ్చినటువంటి రామచంద్రపురం నియోజవర్గ ప్రజలను చులకన భావంతో మాట్లాడడం నీచ రాజకీయాల లబ్ధి కొరకు మరొక్కసారి ప్రజలను మభ్య పెట్టాలి అనుకుంటే నమ్మే పరిస్థితిలో నియోజకవర్గ ప్రజలు లేరని మొన్న జరిగిన సాధారణ ఎన్నికలలో తేటతెల్లమయింది. పత్రిక మాధ్యమం ద్వారా మంత్రి వాసంశెట్టి సుభాష్ వారికి ఒక విషయమును అభ్యదించుకుంటున్నాము. గత వైసీపీ ప్రభు త్వంలో 2019 నుండి 2024 వరకు పేద ప్రజల ఇళ్ల స్థలాలకు సంబంధించినటువంటి భూమి కొనుగోలు విషయంలో ఆ భూములలో మేరకు వేయుట లేదా ఫిల్లింగ్ చేసే విషయంలో అవినీతి జరిగింది అనే ఆరోపణలు పైన, మరియు ఇల్లు నిర్మాణాల పైన, సంబంధించిన అధికా రులు మరియు దర్యాప్తు సంస్థల ద్వారా దర్యాప్తు జరిపించి ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసిన వారిపై,తగు చర్యలు తీసుకోవలసినదిగా మంత్రి సుభాష్ వారికి భాజపా రాష్ట్ర ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జ్ పలివెల రాజు తెలియజేసినారు.

## లేపాక్షి గాంధి శిల్పా బజారు హస్తకళలు కళాత్మక వస్త్రాల ఎగ్జిబిషన్ కమ్ సేల్ ప్రారంభం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ లేపాక్షి హస్తకళల ఎంపోరియం ద్వారా గాంధీ శిల్ప బజార్ పేరిట ప్రదర్శన, అమ్మకాలు ప్రారంభించింది. సెప్టెంబర్ 5వ తేదీ వరకు వారం రోజుల పాటు నిర్వహించే ఈ గాంధీ శిల్పబజార్ ఎగ్జిబిషన్ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు శనివారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. హస్తకళలను ప్రోత్సహించి ఆదరించాలని వారు సూచించారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి అనుగుణంగా ఇక్కడ ప్రదర్శన ఏర్పాటు కావడం అభినందనీయమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. విసి అండ్ ఎండి ఎం.బాల సుబ్రహ్మణ్యంరెడ్డి స్వాగతం పలుకుతూ, కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఈ ప్రదర్శనలో భారతదేశం నలుమూలల నుండి దాదాపు 50 మంది హస్తకళాకారులు పాల్గొని, వివిధ రకాల హస్తకళలు, చేనేత ఉత్పత్తులను ప్రదర్శిస్తారని తెలిపారు. కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, చెక్కబొమ్మలు, తోలు బొమ్మలు, మచిలీపట్నం నుంచి కృత్రిమ ఆభరణాలు, మదనపల్లి నుంచి కుండలు, ఏలూరు నుంచి తివాచీలు, నర్సాపూర్ జరీ వస్తువులు, మచిలీపట్నం, వెంకటగిరి, మంగళగిరి నుంచి కలంకారి బ్లాక్ ప్రింట్లు ఉంటాయి. ఉప్పాడ చీరలు,బీహార్ నుండి బగల్పూర్ సిల్క్,మధ్య ప్రదేశ్ నుండి కోసా చీరలు, కాశ్మీరీ సిల్క్ ,బెంగాల్ కాటన్లు, ఇందులో ఉన్నాయని తెలిపారు. 5వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 11:00 గంటల నుండి రాత్రి 9 వరకుప్రదర్శన ఉంటుందని తెలిపారు.

## మెయిన్‌రోడ్ గుంతలమయం... మరమ్మతులు చేయండి...

### జనరిక్ షాప్ ఆమోదం...



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట ప్రధాన రహదారి గొయ్యలు ఏర్పడి అధ్వన్నం గా వుందని కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్ ఆరోపించారు.వెంటనే కొత్త రహదారి నిర్మించాలని డిమాండ్ చేశారు . చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశం ఈ అంశం ఆయన లేవనెత్తారు. వార్డు ల్లో రోడ్ లు మరమ్మత్తులు చేపట్టేందుకు కౌన్సిల్ ఆమోదించింది. 8 వ వార్డు లో రామాలయం, తదితర రోడ్ లు మరమ్మతులు చేపట్టాలని ఆ వార్డు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్ కోరారు. అందరూ ఆసక్తి గా చూసినా 1 వ అంశం జనరిక్ మెడికల్ షాప్ కేటాయింపు ఎలాంటి చర్చ లేకుండా ఆమోదించారు. గత కౌన్సిల్ లో ఈ అంశాన్ని అధికార పక్షం వైసిపి వాయిదా వేసింది.కాగా ఈ అంశం ఆమోదించాలని స్వయంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చెప్పడం విశేషం.మూడు నెలలు మున్సిపల్ షాపులు అద్దెలు బకాయి లు వున్న వారి జాబితా కౌన్సిల్ కు తీసుకొని రావాలని పదే పదే తను చెప్పినా పెడ చెవిన పెడుతున్నారని ఎమ్మెల్యే రెవెన్యూ విభాగం తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్ని షాపులు బకాయిలు వున్నాయని నిలదీశారు. 16 షాపులు బకాయిలు వున్నాయని నోటీసులు ఇచ్చినట్లు అర్ వో శాస్త్రి వివరించారు.

## మండపేట కమిషనర్ రాము బదిలీ...

### కొత్త కమిషనర్ రంగారావు



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట మున్సిపల్ కమిషనర్ బి రాము విశాఖపట్నం బదిలీ అయ్యారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఏడు నెలల క్రితం విశాఖపట్నం నుంచి మండపేటకు ఆయన బదిలీ అయి ఇక్కడ విధులు నిర్వహించారు. కాగా విశాఖ పట్నం జోనల్ కమిషనర్‌గా బదిలీ చేస్తూ తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. దీనితో ఈయన సోమవారం విశాఖపట్నంలో బాధ్యతలు చేపట్టనున్నారు. కాగా మండపేట మున్సిపల్ కమిషనర్‌గా కనిగిరిలో పని చేస్తున్న టీవీ రంగారావును ప్రభుత్వం నియమించింది. ఈయన గతంలో 2014 ఎన్నికల ముందు మండపేట కమిషనర్‌గా ఐదు నెలలపాటు పనిచేశారు. ఎన్నికల బదిలీల్లో ఆయన ఇక్కడి నుంచి వెళ్లారు. ఇప్పుడు తిరిగి మండపేట కమిషనర్‌గా టీవీ రంగారావు బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన సోమవారం మండపేట కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపడతారని అధికార వర్గాల ద్వారా తెలిసింది.

## మృత బాధితులను పరామర్శించిన జ్యోతుల




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన మచ్చ ఈశ్వర్ బాధిత కుటుంబాన్ని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి, సాయిప్రియ ట్రేడర్స్ అధినేత జ్యోతుల శ్రీనివాసు శనివారం పరామర్శించారు. ఉదయం 9 గంటలకు మచ్చ ఈశ్వర్ ఇంటికి వెళ్ళి తండ్రి మచ్చ గంగ రాజును, తాత మచ్చ నాగేశ్వరరావును కలిసి శ్రీనివాస్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాద వశాత్తూ అతి పిన్న వయస్సులోనే మరణించడం చాలా దురదృష్టమని మచ్చ ఈశ్వర్ మృతి పట్ల జ్యోతుల శ్రీనివాసు తన సంతాపాన్ని ప్రకటించారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సోదరులు గిడ్డి ఆనంద్



**పి.గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పి.గన్నవరం మండలంలోని సచివాలయ ఉద్యోగులతో కలిసి పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సోదరుడు గిడ్డి ఆనందరావు పాల్గొని పెన్షన్ దారులకు పెన్షన్ అందజేశారు ఈ కార్యక్రమంలో కోట రాజేంద్రప్రసాద్. సుంకర నందు.సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు

## ఆనంద్, ఫకీరు మృతికి మాజీ ఎంపీ మార్గాని భరత్ సంతాపం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నగరంలోని ఒకటవ వార్డు లాలా చెరువుకు చెందిన వైఎస్ ఆర్ కాంగ్రెస్ నాయకుడు పత్తర సతీష్ తండ్రి ఫకీరు మృతి చెందారు. ఈ మేరకు శనివారం మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ లాలా చెరువు కు చేరుకుని ఫకీరు పార్థివ దేహంపై పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కాగా కంబాల చెరువు వద్ద గల ఐదవ వార్డు వైఎస్ ఆర్ కాంగ్రెస్ ఇన్ చార్జ్ ఉసురుమర్తి ఆనంద్ కుమార్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

### పురుషోత్తపట్నంలో వర్షాన్ని సైతం
## లెక్కచేయకుండా పింఛన్లు పంపిణీ





**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో ఒకరోజు ముందుగానే పెన్షన్ అందజేయమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శనివారం పురుషోత్తపట్నంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వికలాంగులకు వృద్ధులకు అంగవైకల్యం ఉన్నవారికి ఉదయం నుంచి పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఏవో రమేష్, తెదేపా నాయకులు మంద రాంబాబు, షేక్ మేరా షరీఫ్ (రాజు), వేములపల్లి గంగరాజు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ
## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్యే గిడ్డిసత్యనారాయణ**



**పి.గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నిర్వహించనున్నట్లు పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తెలిపారు. పి.గన్నవరంలోని క్యాంప్ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడారు. ఆదివారం ఉదయం 10:30 నిమిషాలకు పి. గన్నవరం మండలంలోని గంటి పెదపూడి గ్రామం నుండి ఉడుముడి బెల్లంపూడి తాడాల వారి పాలెం యర్రం శెట్టివారి పాలెం. తాటికాయలవారి పాలెం పి. గన్నవరం వరకు ప్రధాన రహదారి వెంబడి మొక్కలు నాటే విధంగా వన మహోత్సవంలో భాగంగా పవన వనం అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ వచ్చే విధంగా
## కృషి చేస్తా: ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**పి.గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పి. గన్నవరం గ్రామానికి చెందిన కుంపట్ల చింతన్న, వెంకటలక్ష్మి దంపతుల కుమారుడు కుంపట్ల వీర వెంకట సురేష్ అనే 16 ఏళ్ల దివ్యాంగుడు, గ్రామంలోని చుట్టగుళ్ళ వారి పేటకు చెందిన చుట్టగుళ్ల సరస్వతి కుమారుడు బాబులు 29 ఏళ్ల కదలిలేని మంచానికే పరిమితమైన వ్యక్తిలకు అర్హత ఉన్నప్పటికీ వారికి పెన్షన్ అందడం లేదు. ఈ విషయం తెలుసుకున్న పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అధికారులతో కలిసి వారిరువురిని కలిశారు. వారి పరిస్థితిని తెలుసుకున్న ఆయన పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ఈ విషయాన్ని ఆయన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఫోన్లో మాట్లాడారు. వారిద్దరికీ పెన్షన్ మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు సాధనాల శ్రీ వెంకట సత్యనారాయణ. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి వాసంశెట్టి కుమార్ గిడ్డి ఆనంద్. తాటికాయల శ్రీనివాసరావు ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు

### ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన
## జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ముమ్మిడివరం ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నున్న ఈవీఎం గోడౌన్‌ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్‌కుమార్ శనివారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. గోడౌన్‌కి ఉన్న సీల్‌ని పరిశీలించి సంబంధిత రిజిస్టర్లో సంతకం చేశారు కార్యక్రమంలో ఏపీ ఈడబ్ల్యుఐడీసీ డీ ఈ సుబ్బరాజు, పోలీసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### అన్ని శాఖల అధికారులు
## సమన్వయంతో పని చేయాలి: ఐటీడీఏ పీఓ శ్రీ అపూర్వ భరత్

- అన్ని శాఖల అధికారులతో సమావేశం అనంతరం అధికారులకు దిశానిర్దేశం
- జీసీసీ గోదాం తనిఖీ అధికారులు తగు సూచనలు
- ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పీఓ శ్రీ అపూర్వ భరత్..
- చట్టి అంగన్వాడీ కేంద్రం అలాగే కస్తూరిబా బాలికల విద్యాలయం సందర్శన..
- మెనూ, పాఠశాల పరిశుభ్రతపై సంబంధిత అధికారులకు సూచనలు..
- పదో తరగతి విద్యార్థినులకు క్లాట్ పరీక్ష గురించి సూచన..







**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు డివిజన్ లోని ఉన్న నాలుగు మండలాల్లో ఈరోజు ఉదయం ఫించన్లు పంపిణీ జోరుగా సాగింది ఫించన్లు పంపిణీ నీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం అనుకున్నట్లు గానే పంపిణీ కి అన్ని ఏర్పాట్లు చేసింది అదేవిధంగా అధికారులను అప్రమత్తం చేస్తూ ఈరోజు పంపిణీ చేశారు. శనివారం ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో చింతూరు ఐటీడీఏ పీవో శ్రీ అపూర్వ భరత్ చింతూరు మండలం నిమ్మలగూడెం గ్రామంలో ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంబంధిత లబ్ధిదారులకి పెన్షన్ పంపిణీ చేశారు తదుపరి ఐటిడిఏ చింతూరు మీటింగ్ హాల్ నందు అన్ని లైన్ డిపార్ట్మెంట్‌లతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన ఐటీడీఏ పీఓ ఈ సమావేశంలో ప్రతి శాఖ యొక్క ఆక్టివిటీస్‌ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఏ చింతూరు వారికి సంబంధిత అధికారులు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తాసిల్దారులు మరియు ఇతర సెక్టోరియల్ ఆఫీసర్స్ పాల్గొనడం జరిగినది. తదుపరి ప్రాజెక్ట్ ఆఫీసర్ జిసిసి గోడౌన్ ను తనిఖీ చేసి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం పీఓ చట్టి నందు గల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించడం జరిగినది. అక్కడ పిల్లలతో కాసేపు ముచ్చటించారు. అదే అంగన్వాడి సెంటర్లో ప్రాజెక్టు ఆఫీసర్ చేతుల మీదుగా ఒక మొక్క నాటించడం జరిగినది. అనంతరం పీఓ కేజీబీవీ విద్యాలయం సందర్శించడం జరిగినది పాఠశాలలో ఉన్న కిచెన్ ను తనిఖీ చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా స్టోర్ రూమ్ ని తనిఖీ చేసి విద్యార్థులకు పెడుతున్న కూరగాయలను గుడ్లను తనిఖీ చేసి స్పెషల్ ఆఫీసర్ రమాదేవి కి తగు సూచనలు చేశారు. తదుపరి పదో తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ దేశవ్యాప్తంగా జరుగుతున్న క్లాట్ ఎగ్జామ్ గురించి విద్యార్థులకు వివరించటం జరిగింది.

## తల్లి పేరు మీద మొక్కలను నాటిన ఐసిడిఎస్ శాఖ..!

- మొక్కల్ని నాటాలని దేశ, రాష్ట్ర ప్రభువుల పిలుపు
- మొక్కలను పంపిణీ చేయని ప్రభుత్వాలు
- ఎవరికి వారే మొక్కల్ని సమకూర్చుకున్నారు





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తల్లి పేరు మీద చెట్టును నాటడం అనే కొత్త సంప్రదాయానికి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెరలేపారు. నేను నా తల్లి పేరు మీద ఒక మొక్కను నాటాను. అలాగే దేశ ప్రజలు అందరూ తమ తల్లులను గౌరవించేలా, ప్రతి ఒక్కరు తమ తల్లి పేరు మీద మొక్కలను నాటాలని మోడీ పిలుపును ఇచ్చారు. ఆ పిలుపును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అందుపుచ్చు కున్నారు. వారిరువురూ స్వయంగా మొక్కలను నాటడమే గాక రాష్ట్ర ప్రజలు కూడా మొక్కలను నాటాలని పిలుపును ఇచ్చారు. ఈ క్రమంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం శంఖవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం మొక్కలను నాటారు. శంఖవరం మండలంలో 14 పంచాయతీల పరిధిలో 32 గ్రామాలు ఉన్నాయి. వీటిలో మొత్తం 57 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో ఐసిడిఎస్ సిడిపీఓ. తేపర్తి దేవీరత్న పద్మావతి, సూపర్ వైజర్లు వింజమూరి వివి. అరుణశ్రీ, బి.వెంకట రజని, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు స్వయంగా అందుబాటులో ఉన్న అరటి, జామ, మామిడి, బాదం వంటి రకాల సుమారు 90 మొక్కలను సమకూర్చు కున్నారు. ఉదయం నుంచీ సాయంత్రం వరకూ కష్టపడి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అంగన్వాడీ భవనాల ప్రాంగణాల్లో ఆ మొక్కలను నాటారు. అలాగే రౌతులపూడి మండలంలో 26 పంచాయతీల పరిధిలోని 44 గ్రామాల్లోని 59 అంగన్వాడీ కేంద్రాల భవనాల ప్రాంగణాల్లో అందుబాటులో ఉన్నంత వరకు మొక్కలను సేకరించుకుని నాటారు. మొక్కలను నాటాలని దేశ, రాష్ట్రాధినేతలు పిలుపునైతే ఇచ్చారు గానీ ప్రభుత్వాలు మాత్రం మొక్కలను పంపిణీ చేయలేదు. ఐసిడిఎస్ పథకంలో అందరూ మహిళా ఉద్యోగులే అయినప్పటికీ వారంతట వారే శ్రమకోర్చి మొక్కలను సమకూర్చుకుని వర్షంలో సైతం తడుస్తూ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమాల్లో రౌతులపూడి మండలం ఐసిడిఎస్ సూపర్వైజర్ జానకీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు రొట్టెలు, పళ్లు పంపిణీ..



**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్:** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో కొవ్వూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పళ్లు మరియు రొట్టెలు పంపిణీ చేయడం జరిగింది. సంస్థ ప్రతినిధి ప్రత్తిపాటి అబెద్నెగో ఒక ప్రకటనలో తెలియజేస్తూ..దాతలు జక్కల వెంకట సత్యనారాయణ, శాంతకుమారి దంపతుల పెళ్లిరోజు,మానుకొండ సుభాషిని పుట్టినరోజు పురస్కరించుకొని, మరియు మంగన్న సర్జికల్ మెటర్నటీ అండ్ నర్సింగ్ హోమ్ తాళ్లపూడి డాక్టర్ మూర్తి వీరందరూ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, రోగులకు,అందులకు వికలాంగులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు వారికి ఏదైనా మీ వంతు సేవలు నిర్వహించాలి అనుకునే మమ్మల్ని సంప్రదించండి 9391089381 మీపేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రత్తిపాటి అబెద్నెగో అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి రాజు, తగరం సుధాకర్, నేరేడుమల్లి ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

### కాపు ఉద్యమ నేత నల్ల సూర్యచంద్రరావుకు
## నివాళులర్పించిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**పి.గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాపు ఉద్యమనేత నల్ల సూర్యచంద్రరావు 12వ వర్ధంతి సందర్భంగా స్థానిక అక్విడేట్ వద్ద గల ఆయన విగ్రహానికి పి గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ. తెలుగుదేశం నాయకులు నామాన రాంబాబు పూలమాల అలంకరణ చేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్ల చంద్రరావు కాపు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు అన్నారు ఆయన చేసిన సేవలు మరువలేమని అన్నారు ఈ కార్యక్రమంలో నల్లా సూర్య చంద్ర కుమారులు నల్లాఅజయ్. నల్ల సంజయ్..నల్లా పెద్ద కాపు. వాసంశెట్టి కుమార్.సాధనాల శ్రీ వెంకట సత్యనారాయణ. ఆదిమూలం సూర్యనారాయణ. కర్రీ బాబురావు. సంసాని పెద్దిరాజు. తాటి కాయల శ్రీనివాసరావు. దైవాల రాంబాబు. మైపాల్ తాతాజీ. సంసాని పెద్దిరాజు. నల్ల సూర్యచంద్రరావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

### అన్న క్యాంటీన్లకు
## పునర్జన్మ అభినందనీయం

**జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పెనుముచ్చి సురేష్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలమేనిఫెస్టోలో భాగంగా ఇచ్చిన హామీలుపై కట్టబడి స్వతంత్ర దినోత్సవం ఆగస్టు 15న ప్రారంభించడం చాలా శుభ పరిణామం అని తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పెనుముచ్చి సురేష్ పేర్కొన్నారు. ఒక ప్రకటనలో సురేష్ మాట్లాడుతూ పేదల కడుపు నింపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి సమలోచనలు చేసి గత ప్రభుత్వం గాలికి వదిలేసిన ఈ పథకానికి పునర్జన్మ ఇవ్వడం ఎంతో అభినందనీయం అని అన్నారు పేదవాడికి ఆహారం ఇల్లు వస్త్రాలు అనేది స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, నినాదం,అతని ప్రేరణతో కేవలం ఐదు రూపాయలకే కడుపునిండా భోజనం పెట్టడం గొప్ప కార్యక్రమంగా అభివర్ణించారు, పేదలు రోజువారి కూలీలు కార్మికులకు ఈ అన్నా క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడతాయని భావించారు, తొలి విడతగా 17 జిల్లాలలో 100 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడం అన్ని వర్గాలలో ఆనంద వ్యక్తం అవుతుందని భావించారు. పేదలు జీవన ప్రణాళికాలు పెరిగేలా సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వానికి మరొక్కసారి పెనుముచ్చి సురేష్ ధన్యవాదాలు తెలిపారు.

### సచివాలయం సిబ్బందిచే
## 257 లబ్దిదారులకు పెన్షన్ పంపిణి



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** రామచంద్రపురం నియోజకవర్గం హసన్ బాద గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల నుండి సెక్రటరీ,సచివాలయం సిబ్బందిచే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ హసన్ బాద గ్రామంలో 257 మంది లబ్దిదారులకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని అదేవిదంగా డయాలసిస్ పేసెంట్ కొండాయయపాలెపు బూరయ్య కి పెన్షన్ క్రింద 10000 రూపాయలు అందివ్వడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని రేపు శెలవు దినం కావడం వలన ఈరోజు 31 వ తేదీనే పెన్షన్లు అందేలా ఏర్పాట్లు చేయడం అభినందనీయమని కొనియాడారు. రామచంద్రపురం నియూజకవర్గ ఎంఎల్ఏ మంత్రి వాసంశెట్టి సుభాష్ పెన్షన్‌లు అన్నీ ఉదయం 5 గంటలకే అందేలా చర్యలు తీసుకొన్నారని వారికి గ్రామ ప్రజల తరుపున కృత్జతలు తెలియజేసారు.

### పెన్షన్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆనందరావు



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం కోడూరుపాడు గ్రామంలో ఎన్టీఆర్ పెన్షన్‌లు లబ్ధిదారులకు గ్రామపంచాయతీ సర్పంచ్ నడింపల్లి సుబ్రహ్మణ్యం రాజు అధ్యక్షతన శనివారం అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు పెన్షన్‌లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అల్లవరం మండల ఎంపీడీవో బి.కృష్ణమోహన్, సర్పంచ్ నడింపల్లి సుబ్రహ్మణ్యం రాజు, దెందుకూరి సత్తిబాబు రాజు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కాపు నేతకు
## ఘనంగా నివాళులర్పించిన నేతలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో కాపు ఉద్యమ నేత స్వర్గీయ నల్లా చంద్రరావు 12వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు నివాళులర్పించారు. అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావు, మెట్ల రమణబాబు, అల్లాడ స్వామి నాయుడు, పెచ్చేట్టి విజయలక్ష్మి, లింగోలు పండు, నల్లా స్వామి, బొర్రా చిట్టిబాబు, కాపు నాయకులు నల్లా విష్ణుమూర్తి, డాక్టర్ ధన్వంతరి నాయుడు, నల్లా అజయ్, సంజయ్, నల్లా పవన్ కుమార్, నల్లా చిట్టిబాబు, కుడుపూడి శ్రీనివాస్‌తో పాటు పలువురు నేతలు నివాళులు అర్పించారు.

### చింతూరు - మారేడుమిల్లి

## ఘాట్ రోడ్డు మూసివేత



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు - మారేడుమిల్లి ఘాట్ రహదారిని మూసి వేస్తున్నట్లు మోతుగూడెం ఎస్సై గోపాలరావు తెలిపారు. మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో పాటు మరో మూడు రోజులు పాటు తుపాన్ ఉన్న నేపథ్యంలో ఘాట్ రహదారిలోని కొండ చరియలు విరిగి పడే అవకాశం ఉన్నందును ప్రస్తుతం ఘాట్ రహదారి మూసి వేయడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క వాహనం ఘాట్ రహదారిలో అనుమతించబడవు అని పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ విషయాన్నీ దృష్టిలో పెట్టుకొని రాజమండ్రి వైపు వెళ్లే ప్రయాణికులు చింతూరు వైపు వచ్చే ప్రయాణికులు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని ఆయన సూచించారు. ఘాట్ రహదారిలో మళ్ళీ ప్రయాణాలు పునరుద్ధించే విషయం తెలియజేస్తామన్నారు.

### జోరువానలోను ఇంటిఇంటికి వెళ్ళి "ఎన్టీఆర్ భరోసా"

### సామాజిక పెషన్లు అందచేసిన

## అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్:** జోరువాన లోను ఇంటిఇంటికి వెళ్ళి "ఎన్టీఆర్ భరోసా" సామాజిక పెషన్లు అందచేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి. ఉదయం 4.30 గంటలకు పెషన్లు పంపిణీ ప్రారంభించి ఉదయం 7 గంటలు అయ్యేపాటికే అనపర్తి నియోజకవర్గంలో దాదాపు 80% పెషన్లు పంపిణీ పూర్తి చేశాం. గతంలో జగన్ వాలంటీర్లు లేకపోతే పెషన్లు పంపిణీ జరగదని చెప్పడం కోసం విశ్వ ప్రయత్నం చేశాడు. ఈవేళ వాలంటీర్లు లేకుండానే సచివాలయ సిబ్బందితో విజయవంతంగా మూడో నెల పెషన్లు పంపిణీ తెల్లవారేపాటికే 60 - 70% పూర్తి చేసే పరిస్థితి వచ్చింది. రేపు సెలవు కారణంగా ఒక్క రోజు ముందుగానే పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేశాం. ఇది కూటమి ప్రభుత్వ విజయం.
















# కార్యకర్తల కృషి ప్రభుత్వానికి పునాది...

**పెన్షన్ అందజేస్తున్న 7.8 వార్డ్ జనసేన ఇన్చార్జ్ పైడిమళ్ళ సతీష్ చేపల వీరబాబు.. ఇన్చార్జ్ పెందుర్తి ప్రదీప్ కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు....**

**వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ అందజేత...**









**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** వానను సైతం లెక్కచేయకుండా ఉదయం 4 గంటల నుండి పెన్షన్ లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది వృద్ధులకు వికలాంగులకు, శాశ్వత అంగ వైకల్యం ఉన్నవారికి ఇంటివద్దనే పెన్షన్ అందజేశారు. 1 వ తేది ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్ అందజేయమని రాష్ట్రంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, మండపేట నియోజకవర్గం ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పిలుపుమేరకు వేకువజామునే కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పెన్షన్ ఇవ్వడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 7.8 వార్డ్ జనసేన ఇన్చార్జ్ పైడిమళ్ళ సతీష్, జొన్నాడ పాపి అమ్మ, టిడిపి 8ఇన్చార్జ్ పెందుర్తి ప్రదీప్ కుమార్, టిడిపి నాయకులు ముమ్మిడివరపు నారాయణరావు, మారంపూడి సూరిబాబు,బొమ్మ గంగాధర్,దూల్ ప్రవీణ్,కందుకూరు గంగరాజు, సచివాలయం సిబ్బంది శ్రీరామ్, పెన్షన్లు అందజేశారు.





# లక్ష్యం పూర్తి చేయాలి...

**ఫించన్‌లు స్వయంగా పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ...**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తెల్లవారు జామున నుండే ఫించన్‌ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు. వికలాంగుల రూ 15 వేలు పించన్లు స్వయంగా ఆయనే అందజేశారు. వర్షం లెక్క చేయకుండా గొడుగు వేసుకుని వార్డుల్లో పాదయాత్ర చేశారు.ఏక్కడ పంపిణీ ఆలస్యం కాకుండా ఎప్పటికప్పుడు అధికారులు పార్టీ నాయకులకు ఫోన్లో దిశ నిర్దేశం చేశారు. మండపేట ప్రభుత్వ ఆసుపత్రి వెనుక 22 వ వార్డులో సాయిల పేట లో మంచం పై వున్న దివ్యంగుడు అలచంద్ర రాము కు ఎమ్మెల్యే ఫించన్ అందజేశారు.వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్దేశిత లక్ష్యం చేరుకోవాలనే వుద్దేశ్యంతో ఫించన్ పంపిణీకి మార్గదర్శకాలు చేశానని చెప్పారు. వంద శాతం శనివారం పూర్తి చేసేందుకు ఉద్యోగులు, సిబ్బంది కృషి చేస్తున్నారనీ పేర్కొన్నారు.ఒకవేళ ఎక్కడైనా మిగిలి ఉంటె సోమవారం ఇస్తారని తెలిపారు. వర్షం అడ్డంకి గా వున్న నియోజక వర్గ వ్యాప్తంగా ఉద్యోగులు, కూటమి నాయకులు భాధ్యత గా పంపిణీ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మండపేట పురపాలక కమిషనర్ బి రాము, మున్సిపల్ ఉద్యోగులు అశోక్, పాలచర్ల లీలా కృష్ణ, వెల్ఫేర్ సెక్రటరీ దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# జోరున వర్షం... ఆగని ఫించన్...



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఓ వైపు జోరున వర్షం కురుస్తుంది. చిమ్మ చీకటిగా మబ్బులు కమ్ముకున్నాయి. దీన్ని సైతం లెక్క చేయకుండా మండపేట టౌన్‌లో శనివారం తెల్లవారుజాము నుంచే సామాజిక ఫించన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ అందించాలనే మంచి సంకల్పంతో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆదేశాలు మేరకు జోరువాన లో 11 వ వార్డు కౌన్సిలర్ కొవ్వాడ బేబి, మున్సిపల్, సచివాలయం సిబ్బంది పించన్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొవ్వాడ అప్పన్న బాబు, మునిసిపల్ ఉద్యోగి, శైలజ, సచివాలయం ఎడ్యుకేషన్ సెక్రటరీ సాంబ శివ, వెల్ఫేర్ సెక్రటరీ లోకేష్ వీ ఆర్ వో పద్మ తదితరులు పాల్గొన్నారు.

### పింఛన్ల పంపిణీలో పాల్గొన్న స్పీకర్





**నర్సీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** నర్సీపట్నం మండలం, ధర్మసాగరంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల పెంపు అమలవుతుందని తెలిపారు. ఇబ్బందులు ఉన్నప్పటికీ, పింఛన్ల పంపిణీ కొనసాగుతుందని, సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే పంపిణీ చేశామన్నారు. ఈ రోజు ఉదయం 9.30 గంటలకే 80 శాతం పింఛన్లు పంపిణీ చేశామని, కొత్తగా అర్హులైన వారికి అక్టోబరు నుంచి పింఛన్లు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అనర్హులైన వారిని తొలగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, డ్వాక్రా గ్రూపు మహిళలందరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 2న పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా గ్రామాలన్నీ శుభ్రం చేసే కార్యక్రమం ప్రతీ గ్రామంలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# పాండే బాత్‌రూమ్ భంగిమ!

అర్జున్‌రెడ్డి హిట్‌తో తారాజువ్వలా దూసుకొచ్చిన షాలినీ పాండే జాడిప్పుడు టాలీవుడ్ లో ఎక్కడా కనిపించని సంగతి తెలిసిందే. నాలుగేళ్ల క్రితం 'నిశబ్దం' సినిమాలో కనిపించింది. ఆ తర్వాత మళ్లీ అమ్మడు పత్తా లేదు. బాలీవుడ్ లో అడపాదడపా సినిమాలు చేస్తోంది గానీ అక్కడా సరైన సక్సెస్ రాలేదు. ఇటీవలే రెండేళ్ల గ్యాప్ అనంతరం 'మహారాజ్' సినిమా చేసింది. ఆ తర్వాత మళ్లీ ఇంతవరకూ కొత్త ప్రాజెక్ట్ ప్రకటించింది లేదు. కొత్త అవకాశాల కోసం ఎదురు చూస్తోంది. కానీ స్టార్ కిడ్స్ వేవ్ కారణంగానూ కొన్ని అవకాశాలు కోల్పోతుంది. ఆ మధ్య షాలిని పాండే నటించాల్సిన సినిమా అన్యన్యా పాండే తన్నుకుపోయింది. ట్యాలెంట్ ఉన్నా? ఆ రకంగా కొన్ని అవకాశాలు కోల్పోతుందనే ప్రచారం ఉంది. ఇక అమ్మడి సోషల్ మీడియా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. సినిమాలతో సంబంధం లేకుండా ఇన్ స్టాలో మాత్రం హీటెక్కిస్తుంది. హాట్ ఫోటోలతో సెగలు పుట్టిస్తుంది. డిజైనర్ దుస్తుల్లో నాకెవ్వరూ సాటి అంటూ పోటీ పడుతుంది. తాజాగా సొగసరి మరో కొత్త ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా గ్రేకలర్ డిజైనర్ దుస్తుల్లో క్యామ్ కిచ్చిన ఫోజులు ఇంట్రెస్టింగ్. హోటల్ గదిలో వివిధ భంగిమల్లో అమ్మడు ఫోజులిచ్చింది. చివరికి ఫోటో సెషన్ కోసం బాత్ రూమ్ ని సైతం విడిచిపెట్టలేదు. బాత్ రూమ్ సింక్ పై కూర్చుని ఇచ్చిన ఫోజు అన్నింటికంటే హైలైట్. ఈసారి అమ్మడి మ్యాకప్ డోష్ పెంచింది. మ్యాకప్ తో ఫేస్ మొత్తం రెడిష్ గా మారిపోయింది. ఐబ్రోస్..హెయిర్ స్టైల్ ప్రతీది సంథింగ్ స్పెషల్ గా హైలైట్ చేసింది. ఇక అమ్మడి రూప లావణ్యంలోనూ మార్పులు తీసుకొచ్చింది. మునుపటి కంటే మరింత సన్నజాజిలా మారింది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది.



## మోక్షజ్ఞ కోసం రంగంలోకి
# క్రేజీ ప్రొడ్యూసర్

దసరా సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న నిర్మాత సుధాకర్ చెరుకూరి. సందీప్ కిషన్ హీరోగా తెరకెక్కిన రన్ సినిమాతో సినిమాస్ బ్యానర్‌పై నిర్మాతగా సుధాకర్ చెరుకూరి సినీ ప్రయాణం మొదలు పెట్టారు. ఆ తరువాత పడిపడి లేచే మనసు. ఆడాళ్ళు మీకు జోహార్లు. రామారావు ఆన్ డ్యూటీ, విరాటపర్వం, దసరా, రంగబలి సినిమాలు సుధాకర్ చెరుకూరి నిర్మించారు. అయితే నిర్మాతగా ఆయనకి వరుసగా ఐదు ఫ్లాప్ లు వచ్చాయి. తరువాత నానితో చేసిన దసరాతో బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకున్నారు. మరల నాగ శౌర్యహీరోగా చేసిన రంగబలి ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. ప్రస్తుతం సినిమాస్ బ్యానర్‌లో నానితో పాటు, విశ్వక్ సేన్ తో మూవీస్ చేయనున్నాడు. అలాగే కన్నడలో దీక్షిత్ శెట్టి హీరోగా ఒక సినిమాని తెరకెక్కిస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ బ్యానర్ లోనే నందమూరి బాలయ్య నటవారసుడు మోక్షజ్ఞ అరంగేట్రం ఉండబోతోందంట. ఇప్పటికే మోక్షజ్ఞ డెబ్యూ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో సూపర్ హీరో కథాంశంతో ఉంటుందనే టాక్ బయటకొచ్చింది.

# టిల్లు గాని గాళ్ వేడి మీద ఉందిలే

డీజే టిల్లు' లాంటి బ్లాక్‌బస్టర్ చిత్రంలో నటించింది నేహా శెట్టి. అంతకుముందు పూరి వారసుడితో 'రొమాంటిక్'లో నటించినా కానీ 'డీజే టిల్లు' విజయం గేమ్ ఛేంజర్ గా మారింది. నేహా రేంజును ఈ చిత్రం అమాంతం పెంచింది. అటుపై నేహా శెట్టి వరుస చిత్రాలకు సంతకాలు చేసింది. ఇటీవల 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'లో అద్భుత నటనతో ఆకట్టుకుంది. ఈ భామ క్యూట్ లుక్స్, మతి చెడే బోల్డ్ ఫ్యాషన్ సెన్స్ యువతరానికి ఇప్పటికే కనెక్టయిపోయింది. తాజాగా టిల్లు గాని బ్యూటీ లైట్ బ్లూ మినీ డ్రెస్ లో ఫోజులివ్వగా అవి ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. నీలిరంగు డిజైనర్ దుస్తుల్లో నేహా ఎంతో వేడిగా కనిపిస్తోంది. నేహా శెట్టి టోన్డ్ ఫిజిక్ కి సరిపడే డిజైనర్ లుక్ ఇది. మేకప్ లెస్ లుక్ లో శెట్టి ఎంతో బ్యూటిఫుల్ గా కనిపిస్తోంది. ఈ ఆకర్షణీయమైన ఫోటోషూట్ సోషల్ మీడియాల్లో వైరల్‌గా మారుతోంది. తాజాగా షేర్ చేసిన ఫోటోషూట్‌కి నేహా అద్భుతమైన క్యాప్షన్‌ని ఇచ్చింది. "కాంతులను పట్టుకోవడం.. రాత్రులను సొంతం చేసుకోవడం" అంటూ రిథమిక్ గా శీర్షికను జోడించింది. నేపథ్యంలో పబ్ వాతావరణం చూస్తుంటే ఎంతో చిల్లింగ్ గా కనిపిస్తోంది. యువనటి స్పీడ్ కి తగ్గట్టుగా ఈ ఫోటోషూట్ అద్భుతంగా కుదిరింది.





# ఊరించింది దీని కోసమా..?

సినిమాలకు ధీటుగా ఇప్పుడు వెబ్ సీరీస్ లు కూడా పుంజుకున్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. సినిమాలకు ధీటుగా ఇప్పుడు వెబ్ సీరీస్ లు కూడా పుంజుకున్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఎలాగు సినీ లవర్స్ అంతా కూడా రేటు ఎంత పెంచినా ఓటీటీల సబ్ స్క్రిప్షన్ తీసుకుంటున్నారు. కాబట్టి వారికి కావాల్సిన టైం లో అవసరానికి మించిన కంటెంట్ అందుబాటులో ఉంటుంది. ఈ క్రమంలో వెబ్ సీరీస్ లకు మంచి క్రేజ్ ఏర్పడింది. ఐతే ఈ పాపులారిటీ తీసుకు రావడంలో మీర్జాపూర్ సీరీస్ ఒకటని చెప్పొచ్చు. అమెజాన్ ప్రైం లో 3 సక్సెస్ ఫుల్ సీజన్లు వచ్చాయి. మీర్జాపూర్ మొదటి సీజన్ సూపర్ హిట్ కాగా రెండు, మూడవ సీజన్ జస్ట్ ఓకే అనిపించాయి. ఐతే మీర్జాపూర్ 3 తర్వాత రీసెంట్ గా మీర్జాపూర్ నుంచి బోనస్ ఎపిసోడ్ ఒకటి వస్తుందని ప్రైమ్ వీడియో ఒకటే హడావిడి చేసింది. బోనస్ ఎపిసోడ్ అంటే కథను కొనసాగిస్తూ సర్ ప్రైజ్ ఏదైనా ఇస్తారేమో అని మీర్జాపూర్ సీరీస్ ఫాలోవర్స్ అనుకున్నారు. కానీ తీరా అది చూశాక ఇంత ఊరించింది దీని కోసమా అనేస్తున్నారు. ఇంతకీ బోనస్ ఎపిసోడ్ గా వారు రిలీజ్ చేసింది ఏంటి అంటే మీర్జాపూర్ డిలీటెడ్ సీన్స్ అన్నమాట. మీర్జాపూర్ సీరీస్ లో డిలీటెడ్ సీన్స్ అన్ని కూడా ఒక స్పెషల్ ఎపిసోడ్ లా చేసి రిలీజ్ చేశారు. ఐతే బోనస్ అంటూ నానా హంగామా చేసింది దీని కోసమా అనేస్తున్నారు ఆడియన్స్. మీర్జాపూర్ సీజన్ 1 ని గుర్మీత్ సింగ్, కరణ్ అన్షుమన్, మిహిర్ దేశాయ్ డైరెక్ట్ చేయగా సెకండ్ సీజన్ ను గుర్మీత్ సింగ్, మిహిర్ దేశాయ్ దర్శకత్వం వహించారు.

## భారీ వర్షంలో
# ఒక్కరోజు ముందే 'పింఛన్'



**తిరుపతి టౌన్, విశ్వంవాయిస్ న్యూస్:** యంత్రాంగం సెప్టెంబర్ ఒకటో తేదీ ఇవ్వాల్సిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ ఒకరోజు ముందే లబ్దిదారులకు అందజేశారు. సచివాలయ సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చంద్రగిరి ఎంఎల్ఎ పులివర్తి నాని పాకాల మండలంపుదిపట్లబైలు పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. రామచంద్రాపురం మండలం అనుప్పల్లిలో 98 శాతం పింఛన్ల పంపిణీ జరిగిందని ఎంపిడిఓ శ్రీనివాసులు తెలిపారు. మాజీ ఎంపిపి డి.బిందు మాధవి, పంచాయతీ కార్యదర్శి భువన ఆధ్వర్యంలో అనుప్పల్లిలో పంపిణీ చేశారు. సత్యవేడు మండలం వెంకటరాజులకండ్రిగ గ్రామంలో ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం నేతృత్వంలో అందజేశారు. పొద్దు పొడవక ముందే పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ జరగడం సిఎం చంద్రబాబు గొప్పతనమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పరమశివం (భాషా), మాజీ ఎంపీపీ మస్తాన్ యాదవ్, ఆడిటర్ రోశయ్య, బిఎన్ కండ్రిగలో మండల అభివృద్ధి అధికారి త్రివిక్రమరావు ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ చేశారు. ఓజిలి మండలంలో సూళ్లూరుపేట ఎంఎల్ఎ నెలవల విజయశ్రీ పంపిణీ చేశారు. ఇన్‌ఛార్జి నెలవల సుబ్రమణ్యం, సర్పంచి ముసులూరు వీరమ్మ, మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజరుకుమార్‌నాయుడు పాల్గొన్నారు. గూడూరు ఎంఎల్ఎ పాశిం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో 24వ వార్డులో పెన్షన్లను పంపిణీ చేశారు. టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణిరెడ్డి చెన్నూరులో పంపిణీ చేశారు. పుత్తూరు 20వ వార్డు కల్యాణపురం ఎస్టీ కాలనీలో వెల్ఫేర్ సెక్రటరీతో కలిసి టిడిపి అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు పెన్షన్లు పంపిణీ చేశారు. రూరల్ మండలంలోని తడుకు పంచాయతీ దళితవాడలో టిడిపి చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య పింఛన్లను అందజేశారు. ఏర్పేడు మండలంలోని బండారుపల్లి, మన్నసముద్రం, మేర్లపాక, ఆమందూరు పంచాయతీలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ను రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. తొట్టంబేడు మండలంలో శనివారం ఒక్కరోజే 97.56 శాతం పంపిణీ చేసినట్లు ఎంపిడిఓ సురేష్‌బాబు తెలిపారు. మిగిలిన 162 మందికి సోమవారం అందజేయనున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు తెలిపారు.

## సమాచార శాఖ సీనియర్ అసిస్టెంట్
# పుల్లమాంబ పదవీ విరమణ





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** సుధీర్ఘ కాలం విధులను సమర్ధ వంతంగా నిర్వహించి నేడూ పదవీ విరమణ చేయుచున్న సీనియర్ అసిస్టెంట్ పుల్లమాంబ సేవలు అందించే క్రమంలో చూపిన పనితీరు అభినందనీయం అని జిల్లా సమాచార పౌర సంబంధాలు అధికారి సీహెచ్. శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీపీఆర్వో ఐ. కాశయ్య, డివిజనల్ పిఆర్వో ఎమ్. లక్ష్మణా చార్యులు,సహాయ సమాచార కార్యనిర్వాహక ఇంజినీర్ ఎన్. వెంకటేశ్వర్లు తదితరులు అభినందనలు తెలియజేశారు. తూర్పు గోదావరి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ లో 37 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా కాలం టైపిస్ట్ గా , సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన నేతల పుల్లమాంబ 31.8.2024 పదవీ కార్యక్రమం స్థానిక ఆనం కళాకేంద్రం సర్వరాయ వేదిక పై ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లమాంబ , శ్రీనివాస శర్మ దంపతులను ఘనంగా సత్కరించడం జరిగింది. 1987 లో టైపిస్టు గా కొవ్వూరు డివిజనల్ పి ఆర్వో కార్యాలయంలో పనిచేసి, నరసాపురం, కాకినాడ, రాజమహేంద్రవరం లలో పని చేసే నేడు పదవీ విరమణ చెయ్యడం జరిగిందన్నారు. పదవీ విరమణ సందర్భంగా సన్మానం చేసిన తోటి ఉద్యోగులకు, స్నేహితులు, బందు మిత్రులకు ఎన్.పుల్లామాంబ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియ చేసి సన్మానం చేసిన వారిలో సహాయ ఇంజనీర్ కె. శాంతి కుమారి , లైబ్రేరియన్ వి.శేఖర్,టైపిస్టు సీహెచ్. రామకృష్ణా, ఈ సురేష్, జూనియర్ అసిస్టెంట్ కే సోమ శేఖర్,సిబ్బంది పి. వేంకటేశ్వర రావు, రమణ, జానీ, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షంలో రాజమండ్రి వెళ్లి పింఛన్ల పంపిణీ

## బాధ్యతతో పనిచేసినందుకు పలువురి ప్రశంసలు





**చాగల్లు, విశ్వంవాయిస్ న్యూస్:** భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయమైనప్పటికి ఆ సచివాలయ ఉద్యోగులు బాధ్యతతో పింఛన్ల పంపిణీ చేయటం ప్రశంసలు కురిపించాయి.వివరాల్లోకి వెళ్తే...తూర్పుగోదావరి జిల్లా చాగల్లు గ్రామ సచివాలయం -3లో పనిచేస్తున్న గ్రేడ్ -3 ఏ.ఎన్.ఎం జె.సీతామహాలక్ష్మి, సర్వేయర్ వై.శిరీషలు తెల్లవారు జాము నుంచి పింఛన్లు పంపిణీ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో వాళ్ళ పరిధిలో ఇద్దరు పింఛను దారులు రాజమండ్రిలో వైద్య సహాయం పొందుతున్నారు. ఈ విషయాన్ని గ్రహించిన ఇరువురు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రాజమండ్రి వెళ్లి చికిత్స పొందుతున్న పింఛను దారులు ఎ.లింగేశ్వరరావు, కె.మంగమ్మలకు పింఛన్లు అందజేశారు. దీంతో కుటుంబ సభ్యులు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కష్టకాలంలో వైద్య ఖర్చులకు పింఛను సొమ్ములు ఎంతగానో ఉపయోగపడ్డాయని వారంతా భావించారు. ఈ సందర్భంగా ఇరువురు సచివాలయ సిబ్బందిని పలువురు నాయకులు ప్రశంసించారు.



# సీసీ కెమెరాలు తప్పనిసరి

**చిత్తూరు, విశ్వంవాయిస్ న్యూస్:** పోలీసింగ్ స్కిల్స్, విజిబుల్ పోలీసింగ్ పెంచే విధంగా పని చేయాలని, ప్రజలతో సామరస్యంగా, సఖ్యతతో చట్టంపై గౌరవం పెంపొందేటట్లు మెలగాలని, ఎర్రచందనం, నాటుసారా, ఇసుక అక్రమ రవాణ నేరస్తులపై ఉక్కు పాదం మోపి, పిడి యాక్ట్‌లు ప్రయోగించాలని జిల్లా నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో శనివారం ఎస్పీ జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ అండ్ నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, 174 సిఆర్‌పిసి కేసులు, మిస్సింగ్, చీటింగ్, 102 సిఆర్‌పిసి, ఐటి యాక్ట్ కేసులు, సైబర్ నేరాలు, ఇతర కేసులను సమీక్షించారు. పోలీస్‌స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్, రికార్డ్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల ఛేదింపుకు పరిష్కారానికి, నేరనియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు, మెళకువలను అధికారులకు దిశానిర్దేశాలు చేశారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com